



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


బీసీసీఐ సంచలన నిర్ణయం..

## ఐపీఎల్ వారం వాయిదా

త్వరలో నూతన షెడ్యూల్‌ను విడుదల చేస్తామని ప్రకటన

18

### జూలై 10న

# హంద్రీనీవా నీరు విడుదల



- పనుల పూర్తికి రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- ఫేజ్1లో 1,98,000 ఎకరాలకు నీళ్లు
- ఫేజ్ 2లో 4,04,500 ఎకరాలకు సాగునీరు
- గత పాలకుల నిర్లక్ష్యంతో హంద్రీనీవా ప్రశ్నార్థకం
- కూటమి ప్రభుత్వం వచ్చాక శరవేగంగా పనులు
- చాయాపురం సభలో సీఎం చంద్రబాబు వెల్లడి
- ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఎం
- మురళీనాయక్ ఆత్మకు శాంతి కలగాలంటూ మౌనం

2



## అమర వీరుడికి నివాళి

సీఎం చంద్రబాబు నాయుడు

5

మళ్లీ డ్రోన్ దాడులకు తెగబడ్డ పాక్

## తిప్పికొట్టిన భారత బలగాలు

7

### దిక్కుతోచని దాయాది.. దుర్నీతి

- 36 ప్రాంతాలపై 400 డ్రోన్లతో దుస్సాహసం
- దాదాపు అన్నింటినీ కూల్చేశాం
- దాడుల్లోనూ పాకిస్థాన్ కుటిల వైఖరి
- పౌర విమానాలను రక్షణ కవచంలా వాడుకుంటున్న వైనం
- పాక్ కుయుక్తులను బయటపెట్టిన భారత అధికారులు

16

వీరజవాన్ మురళీనాయక్ ధైర్యసాహసాలు రాష్ట్రానికే గర్వకారణం

- మంత్రి లోకేష్ సంతాపం

5



# సరిహద్దుల్లో మన జవాన్ వీరమరణం

- పాక్ కాల్పుల్లో శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన మురళీనాయక్ మృతి
- మూడు రోజుల క్రితమే నాసిక్ నుంచి జమ్ముకాశ్మీర్‌కు
- అమర జవాన్‌కు మంత్రుల నివాళి
- ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ

6

అమరవీరుడు మురళీ నాయక్

- నందమూరి బాలకృష్ణ నివాళి

5



## దుష్ట పాకిస్థాన్ పీచమణచాలి

- అమరజవాన్ మురళీనాయక్‌కు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘన నివాళి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల ఉద్ఘాటన

# ప్రజాసేవే పరమావధి కావాలి



- అధికారం, స్వలాభం కోసం రాజకీయాల్లోకి రాకూడదు
- పేదల ఉన్నతి, రాష్ట్ర ప్రగతి లక్ష్యం కావాలి
- ఎన్టీఆర్, చంద్రబాబు అడుగుజాడల్లో నడుద్దాం
- టీడీపీ శిక్షణ తరగతుల్లో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

5

### అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు టీడీపీ

- కార్యకర్తల సంక్షేమంపై చంద్రబాబు, లోకేష్ శ్రద్ధ
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఓటర్ల జాబితాను ఆరునెలలకోసారి పరిశీలించాలి
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

10

### గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులకు రూ.156 కోట్లు

- ఆ ప్రాంతాల్లో ఐసీడీఎస్ కార్యక్రమాల అనుసంధానం
- మంత్రి గుమ్మడి సంధ్యారాణి వెల్లడి ఐటీడీఏ, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సమీక్ష

9

# జూలై 10న హంద్రీనీవా నీరు విడుదల

- పనుల పూర్తికి రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- ఫేజ్1లో 1,98,000 ఎకరాలకు నీళ్లు
- ఫేజ్ 2లో 4,04,500 ఎకరాలకు సాగునీరు
- గత పాలకుల నిర్లక్ష్యంతో హంద్రీనీవా ప్రశ్నార్థకం
- కూటమి ప్రభుత్వం వచ్చాక శరవేగంగా పనులు
- చాయాపురం సభలో సీఎం చంద్రబాబు వెల్లడి
- ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఎం
- మురళీనాయక్ ఆత్మకు శాంతి కలగాలంటూ మౌనం




ఉరవకొండ (చైతన్య రథం): జూలై 10న హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నీటిని విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రాజెక్టులో ఫేజ్ -1, 2 కింద 554 కి.మీ.మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఐదేళ్లు హంద్రీనీవా పనులు ఆగిపోయాయని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులను శరవేగంగా పూర్తి చేస్తోందన్నారు. పోలవరం- బనకచర్ల పూర్తయితే సీమలో కరవు అనే మాట వినబడదని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరు అందుతుందన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనులను క్షేత్రస్థాయిలో సీఎం పరిశీలించారు. అనంతరం చాయాపురంలో నిర్వహించిన ప్రజావేదికలో పాల్గొన్నారు. దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం చంద్రబాబు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు.

## సీమను రతనాలసీమ చేస్తానని ఆరోజే చెప్పా

1996 మార్చి 11న నేను ఉరవకొండ నియోజకవర్గంలో హంద్రినీవాకు శంకుస్థాపన చేశాను. మనందరి ప్రియతమ నేత ఎన్టీఆర్ కలహంద్రినీవా. ఆనాడు రాయలసీమకు నీరు లేదు. ఎడారిగా మారిపోతుందని అందరూ చేతులెత్తేశారు. అలాంటి పరిస్థితుల్లో నమ్మకం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. ఆనాడు కృష్ణా జలాలను బచావత్ అవార్డు ప్రకారం కేటాయించేవారు. మిగులు జలాలు వాడుకునే అవకాశం ఏపీకి ఉందని భావించిన ఎన్టీఆర్ హంద్రినీవా, గాలేరు, నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులు తెచ్చి సీమ దశ దిశా మార్చే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రి అయ్యాక సీమకు ఏం చేయాలో అన్నీ చేశాను. ఈ జిల్లాకు నేను ఎప్పుడు వచ్చినా ప్రత్యేకంగా ఈల సౌండ్ వస్తుంది. ప్రజలు పరుగెత్తుకొచ్చి జిందాబాద్ కొడతారు. ఈ జిల్లా రూపురేఖలు మార్చాలని నిర్ణయించాను. ఒకప్పుడు ఇక్కడ వేరుశెనగ పంటే వేసేవారు. పదేళ్లలో రెండేళ్లు మాత్రమే పంట వచ్చేది. నాయకులు నా దృష్టికి తెస్తే రైతులకు నష్ట పరిహారం ఇచ్చాం. నాకింకా గుర్తుంది. ఒకసారి కరువు వచ్చి మనుషులకు, పశువులకు నీరు లేదు. పశువుల కోసం చెరువుల దగ్గర క్యాంపులు పెట్టాం. కోస్తా నుంచి గడ్డి తెచ్చి పశువులను కాపాడాం. రాయలసీమ రాళ్ల సీమ అని చాలామంది అన్నారు. రతనాలసీమ చేస్తానని ఆరోజు చెప్పాను. మొన్నటి ఎన్నికల్లో కూటమికి జిల్లా వాసులు పట్టం కట్టారు అని చంద్రబాబు పేర్కొన్నారు.

## చెప్పిన గంటలోనే జీవో ఇచ్చా

నీరు ఉంటేనే ఏదైనా సాధ్యం. నీటి వనరుల కోసం హంద్రినీవాను వెడల్పు చేస్తానని చెప్పిన గంటలో జీవో ఇచ్చాను. అదే సమయంలో 37 శాతం పనులు పూర్తి చేశాను. 2014లో మేం గెలిచాక సీమ ప్రాజెకక్టులపై దృష్టి పెట్టాం. కియా పరిశ్రమను ఏపీకి రమ్మంటే నీళ్లు ఎక్కడున్నాయో చెప్పమన్నారు. ఆరు నెలల సమయం తీసుకుని గొల్లపల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఐదేళ్లలోనే కరువు జిల్లాకు కియా వచ్చేలా చేశాం. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో ఒక్క రూపాయి అయినా ఖర్చు పెట్టారా? ఒక్క రోడ్డుకైనా మట్టి వేశారా, గుంటలు పూడ్చారా? కాల్వల్లో గంప మట్టి తీశారా ... అలాంటి ప్రభుత్వాలవల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ ఉండదు' అంటూ వైసీపీని ఎత్తిపొడిచారు.

## మీలో ఆనందానికి హంద్రినీవానే కారణం

'2014-19 మధ్యకాలంలో ఇక్కడ ఇరిగేషన్ కోసమే రూ.70 వేల కోట్లు ఖర్చు చేశాం. ఒక్క రాయలసీమలోనే రూ.12,441 కోట్లు ఖర్చు చేశాం. హంద్రినీవాలో రూ.4,200 కోట్లు ఖర్చు చేశాం. 10 మీటర్లనుంచి 16.5 మీటర్ల వెడల్పు చేశాం. 40 టీఎంసీ నీరు తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ సీజన్‌లోనే పనులు పూర్తి చేస్తాం. 23నుంచి 34 ప్యాకేజీలు పనులు పూర్తయ్యాయి. గొల్లపల్లి, మడకశిర బ్రాంచ్ కెనాల్ పూర్తిచేశాం. చెర్లోపల్లి, జీడిపల్లి ప్రాజెక్టులు పూర్తిచేశాం. హంద్రీనీవా ప్రాజెక్టు కోసం 512 ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. మొత్తంగా 1040 మిషన్లు పనిచేస్తున్నాయి. మొన్నటి వరకూ పుట్టపర్తి చుట్టుపక్కల నీరు కనిపించేది కాదు. ఇప్పుడు ఎక్కడ చూసినా నీరు కనిపిస్తుంటే ఆనందంగా ఉంది. ఒకప్పుడు ఇక్కడి జనం దిగాలుగా ఉండేవారు. ఇప్పుడు హుషారుగా ఉన్నారు. నీరు అందడంతోనే మీలో ధైర్యం వచ్చింది. అందుకు హంద్రినీవానే కారణం. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి కుప్పం వరకూ హంద్రినీవా 770 కిలోమీటర్లు పొడవుంది. ఇది ఆసియాలోనే పొడవైనది' అని చంద్రబాబు వివరించారు.

## ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఎకరాకూ సాగునీరు

'ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్-1 కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు... మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఫేజ్-2 కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ నీటితో హార్టికల్చర్ పంటలు వేసుకుంటే రైతాంగం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఇజ్రాయిల్ దేశంలో అప్పట్లోనే మైక్రో ఇరిగేషన్‌తో పంటలు పండించేవారు. ఈ విధానానికి దేశంలో మనమే మొదటిగా శ్రీకారం చుట్టాం. గత ఐదేళ్లలో డ్రిప్, మైక్రో ఇరిగేషన్ పథకాలు ఇవ్వలేదు. దేశంలోనే 90 శాతం డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీ ఇచ్చేది ఏపీ ప్రభుత్వమే. పోలవరం- బనకచర్ల పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. 2 వేల టీఎంసీ నీరు గోదావరి నుంచి సముద్రంలోకి పోతోంది. అందులో 300 టీఎంసీ నీరు మనం తెచ్చుకోగలిగితే రాష్ట్రమంతా సస్యశ్యామలం అవుతుంది. ప్రతి ఎకరాకూ నీరు అందుతుంది. రైతులు బంగారం పడిస్తారు. ప్రాజెక్టు కోసం రూ.81 వేల కోట్లు కావాలి. సంకల్పం ఉంటే అదే దారి చూపుతుంది. పోలవరం నుంచి బనకచర్ల వరకూ నీరు తెస్తే నా జీవితం సార్ధకమవుతుంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## దేశాన్ని రక్షించే సమర్థ నాయకుడు మోదీ

దేశాన్ని రక్షించే శక్తి ప్రధాని మోదీకి ఉందని ఇటీవల అమరావతి సభలో నేను చెప్పాను. మనదేశం టెర్రరిజానికి వ్యతిరేకం. పహల్గామ్ ఘటనలో ఆడబిడ్డలు, పిల్లలముందు మగవారిని కిరాతకంగా పొట్టనపెట్టుకున్నారు. తీవ్రవాదానికి ప్రపంచంలో చోటులేదని ప్రధాని మోదీ చెప్పారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టులను హతమార్చింది. పాకిస్తాన్ మనపై దాడులు చేస్తూ కవ్వింపు చర్యలకు దిగుతోంది. దేశ రక్షణలో భాగంగా మన తెలుగుబిడ్డ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధించింది. అతని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉంటాం. ఎందరో యువకులు రక్షణశాఖలో చేరుతున్నారు. సైన్యానికి మనమంతా అండగా ఉండాలి. వారి పోరాటానికి మద్దతివ్వాలి. ప్రపంచంలో హింసకు తావులేదు. ప్రగతిలో పోటీ పడాలి. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలి కానీ సమస్యలు సృష్టించడం సరికాదు' అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

## రాష్ట్రమంతటా సంక్షేమ ఫలాలు

'రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. 63 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నాం. ఇందుకోసం రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి ఇల్లు, మంచినీటి కుళాయి, మరుగుదొడ్లు, కరెంటు, దీపం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నదే నా లక్ష్యం. ఇప్పటికే 200కు పైగా అన్నాక్యాంటీన్లు ఏర్పాటు చేశాం. దీపం-2 పథకం కింద 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. మత్స్యకారులకు రూ.20 వేలు వేశాం. 16 వేలకు పైగా టీచరు పోస్టులు భర్తీ చేయబోతున్నాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఏడాదిలో మూడు విడతల్లో రూ.20 వేలు పెట్టుబడి సాయం అందిస్తాం. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు అందిస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. భద్రత విషయంలోనూ కఠినంగా వ్యవహరిస్తున్నాం. ఆడబిడ్డల జోలికొస్తే నేరస్థుల పనిపడతాం. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. త్వరలో హెల్త్ డిజిటల్ కార్డులు అందుబాటులోకి తెస్తాం. గుంతల రోడ్లు గత పాలకుల ఎలా పాలించారో చెప్పాయి. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే రాష్ట్రమంతటా గుంటలు పూడ్చామని చంద్రబాబు అన్నారు.

## ఉరవకొండలో అభివృద్ధి పరుగులు

ఉరవకొండకు టెక్స్ టైల్ పార్క్ మజూరు చేస్తున్నాం. గొట్టిపాడు దగ్గర బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. కొట్టాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేస్తున్నాం. జీడిపల్లి నిర్వాసితులకు వెంటనే పరిహారం అందిస్తాం. 40 వేల ఎకరాల్లో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పునరుద్ధరిస్తాం. రామసాగరం బ్రిడ్స్, జీడిపల్లి, భైరవారితిప్ప, పేరూరు సహా అన్నింటికీ ప్రాధాన్యత ఇచ్చి పూర్తిచేస్తాం. చాయాపురం గ్రామాభివృద్ధికి ప్రభుత్వపరంగా సహాయం అందిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

## పీ4తో పేదరిక నిర్మూలనకు శ్రీకారం


'అభివృద్ధి వికేంద్రీకరణ గురించి ఆలోచిస్తున్నా. పేదరికం నుంచి అందరినీ పైకి తేవాలి. నేను అవకాశాలను ఉపయోగించుకుని అంచెలంచెలుగా ఎదిగాను. ఎన్టీఆర్, మోదీ, అంబేద్కర్, కలామ్, గాంధీజీలాంటి వారు కూడా ఒకప్పుడు సామాన్యులే. అంబేద్కర్‌కు బరోడా రాజు అండగా నిలబడ్డారు. ఆయనిచ్చిన 12 డాలర్ల డబ్బుతో లండన్‌లో లా చేశాడు. రాజ్యాంగం రచించాడు. కలామ్ దేశమే గర్వించదగ్గర లీడర్‌గా ఎదిగారు. ఆయనకు ఒక అయ్యంగార్ అన్ని విషయాల్లో అండగా నిలబడ్డారు. సమాజంలో పైకొచ్చిన 10 శాతం మంది కిందస్థాయిలో ఉన్న 20 శాతం మందిని ఆదుకోవాలి. 2029 నాటికి పేదరికం లేని సమాజాన్ని తయారుచేయడం లక్ష్యంగా పెట్టుకున్నాను. ఉగాది రోజున పీ4కు శ్రీకారం చుట్టాం. ఆగస్టు 15నాటికి 20 లక్షల కుటుంబాల బాధ్యత తీసుకునే మార్గదర్శులను రెడీ చేస్తాం. ఒక మనిషగా సాటి మనిషికి సాయం చేయాలి. ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు.

ఈ సందర్భంగా బంగారు కుటంబానికి ఎంపికైన సాయాపురం గ్రామస్థురాలు పార్వతి మాట్లాడుతూ 'నాకు నలుగురు పిల్లలు. వారిలో ముగ్గురు ఆడపిల్లలు. రెండేళ్ల క్రితం కరెంటు షాక్ కొట్టడంతో మా ఆయన ఆరోగ్యం పాడయ్యింది. ఆయన ఏం సంపాదించలేడు. కూలి పనికి వెళ్లి నేనే కుటుంబాన్ని పోషిస్తున్నాను. ఉండటానికి ఇల్లు ఇచ్చి, మా ఆయనకు ఉపాధి కల్పించమని సీఎం గారిని కోరుతున్నాను' అన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. 'పార్వతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇల్లు కట్టిస్తాం. ఆమె నలుగురు పిల్లలకు ఒకొక్కరికి రూ.లక్ష డిపాజిట్ చేస్తాం. తల్లికి వందనం కింద రూ. 15 వేలు ఇస్తాం. ఆమెకు ఉపాధి, ఆమె భర్తకు ఉద్యోగమిచ్చే బాధ్యత మార్గదర్శులు తీసుకోవాలి' అని కోరారు.

మార్గదర్శి అనంతయ్య మాట్లాడుతూ.. రూ.5 వేల పెట్టుబడితో వ్యాపారం మొదలుపెట్టి రూ.250 కోట్ల టర్నోవర్ స్థాయికి నేను చేరాను. 20ఏళ్లుగా నేను సేవా కార్యక్రమాల్లో ఉన్నాను. వందలాది కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తయారుచేశాను. అలాంటి వారిలో ఒకరు ప్రస్తుత అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్. పార్వతి కుటుంబానికి అన్ని విధాలా సాయం చేస్తాం. ఆమె భర్తకు మా కపెంనీలో సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగమిస్తాం. పిల్లలు ఎంతవరకూ చదువుకున్నా ఆ ఖర్చులు భరిస్తా'మని హామీ ఇచ్చారు. మరో మార్గదర్శి రామకృష్ణ మాట్లాడుతూ 'ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 1500 మంది విద్యార్థులతో ప్రాజెక్టు చేస్తున్నాం. చాయాపురంలో 15 కుటుంబాలను దత్తత తీసుకుంటానని' హామీ ఇచ్చారు.







అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులపై అధికారులను ఆరాతీశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను సీఎం తిలకించారు. కి.మీ మేర సాగుతున్న పనులను డ్రోన్ ద్వారా పరిశీలించారు. ప్రోగ్రామింగ్ ద్వారా రోజూ ఎంతమేర పనులు చేశారో డ్రోన్ ద్వారా పర్యవేక్షించాలని సూచించారు. నాలుగు ఏజన్సీల ద్వారా పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు. ఇటీవల నాలుగుసార్లు వర్షాలు కురవడంతో పనులకు కొంతమేర ఆటంకం ఏర్పడిందని తెలుపగా... ఇకపై వేగంగా పనులు సాగించాలని సీఎం సూచించారు. నిర్దేశిత కాలానికి ఎట్టిపరిస్థితుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.



























హంద్రీనీవా సుజల స్రవంతి పనుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం జలవనరుల శాఖ అధికారులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం



# ఏపీ జవాను వీరమరణం

## కశ్మీర్ కాల్పుల్లో నేలకొరిగిన మురళీనాయక్ - సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి.. నివాళి

గోరంట్ల (చైతన్య రథం): శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాను జమ్మూకశ్మీర్లో వీరమరణం పొందారు. గోరంట్ల మండలం గడ్డతండా పంచాయతీ కల్లితండాకు చెందిన మురళీనాయక్ మృతి చెందినట్లు కుటుంబసభ్యులకు శుక్రవారం ఉదయం సమాచారం అందింది. సరిహద్దులో చొరబాటుదారుల కాల్పుల్లో ఆయన చెందినట్టు అధికారులు తెలిపారు. 2022లో అగ్నివీర్ జవానుగా సైన్యంలో చేరిన మురళీనాయక్.. రెండు రోజుల క్రితం వరకు నాసిక్‌లో విధులు నిర్వర్తించారు.

భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్మీ అధికారులు ఆయనను నాసిక్ నుంచి జమ్మూకశ్మీర్‌కు పిలిపించారు. ఈక్రమంలో శుక్రవారం తెల్లవారుజామున చొరబాటుదారుల కాల్పుల్లో మురళీనాయక్ మరణించారు. ఈ సమాచారం తెలియడంతో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వీర జవాను



మురళీనాయక్ మరణంపై సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీనాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాంనాయక్‌లతో ఫోన్‌లో పరామర్శించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళి త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందని సీఎం అన్నారు. 25ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం తెలిపారు. వీరజవాన్ మురళి తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిది అయినా.... ధైర్యంగా ఉండాలని ముఖ్యమంత్రి వారిని కోరారు. మంత్రి సవిత కల్లితండాకు వెళ్లి తల్లిదండ్రులను ఓదార్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5లక్షల చెక్కును మురళీనాయక్ తల్లిదండ్రులకు ఆమె అందజేశారు.

### సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

దేశ రక్షణలో సైనికుడు మురళీనాయక్ ప్రాణాలు కోల్పోవడం విషాదకరమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఈమేరకు 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీనాయక్‌కు నివాళి అర్పిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆయన కుటుంబసభ్యులకు సీఎం తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# వీరజవాన్ మురళీనాయక్ ధైర్యసాహసాలు రాష్ట్రానికే గర్వకారణం

## - మంత్రి లోకేష్ సంతాపం

అమరావతి (చైతన్యరథం): ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూకశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్ వీరమరణం పొందడం తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గడ్డంతాండ పంచాయతీ కళ్లితాండా గ్రామానికి చెందిన మురళీ నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తామని, ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని మంత్రి లోకేష్ భరోసా ప్రకటించారు.

# అమర వీరుడికి నివాళి

## సీఎం చంద్రబాబు నాయుడు



కర్నూలు (చైతన్య రథం): దేశ రక్షణకు ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్‌కు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఘననివాళి అర్పించారు. శుక్రవారం అనంతపురంజిల్లా పర్యటన అనంతరం సాయంత్రం 5.55 గంటలకు కర్నూలు ఎయిర్‌పోర్ట్ చేరుకున్న సీఎం.. కర్నూలు ఎయిర్ పోర్ట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మురళీ నాయక్‌కు నివాళి అర్పించారు. నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం ప్రార్థిస్తూ,వారిచిత్రపటం ముందు పుష్పగుచ్ఛాన్ని ఉంచి, ఘన నివాళి అర్పించారు.ముఖ్యమంత్రితోపాటు కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు,పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, డీఐజీ కోయ ప్రవీణ్, నంద్యాల ఎస్పీ, కర్నూలు జిల్లా ఇంచార్జి ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా,జాయింట్ కలెక్టర్ బి.నవ్య, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ తదితరులు నాయక్‌కు నివాళి అర్పించారు. అనంతరం కర్నూలు ఎయిర్ పోర్టునుండి ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లికి బయలుదేరారు.

# అమరవీరుడు మురళీ నాయక్

## - నందమూరి బాలకృష్ణ నివాళి

అమరావతి(చైతన్యరథం): దేశ రక్షణలో భాగంగా ఆపరేషన్ సిందూర్‌లో రాష్ట్రానికి చెందిన జవాన్ మురళీనాయక్ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సంతాపం వ్యక్తం చేశారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించి అమరవీరుడైన శ్రీసత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్‌కి అశ్రు నివాళులు అర్పిస్తున్నానన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రజాసేవే పరమావధి కావాలి

- అధికారం, స్వలాభం కోసం రాజకీయాల్లోకి రాకూడదు
- పేదల ఉన్నతి, రాష్ట్ర ప్రగతి లక్ష్యం కావాలి
- ఎన్టీఆర్, చంద్రబాబు అడుగుజాడల్లో నడుద్దాం
- టీడీపీ శిక్షణ తరగతుల్లో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా




అమరావతి (చైతన్యరథం): అధికారం కోసమో, ఆర్థిక లాభాల కోసమో ఎవరూ రాజకీయాల్లోకి రాకూడదు.. రాజకీయ నాయకుడు అంటే ప్రజలకు సేవకుడై ఉండాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ ఆదేశాల మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ శిక్షణ కార్యక్రమం మూడోరోజు శుక్రవారం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీ నాయకులు లక్ష్మణ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి నేతలను ఉద్దేశించి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా మాట్లాడుతూ ప్రజల సేవే పరమాత్మ సేవగా భావించి రాజకీయాల్లో రాణించే వ్యక్తులే ప్రజల హృదయాలను గెలుచుకొని శాశ్వతంగా రాజకీయాల్లో మనగలుగుతారన్నారు. ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం అనే నినాదంతో పుట్టిన పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. ప్రజలు కూడు, గుడ్డ, నీడ కోసం అల్లాడకూదని.. నాడు అన్న ఎన్టీఆర్ మహోన్నతమైన ఆశయంతో ముందుకు సాగి.. పేదల ఉన్నతికి, వారి ప్రగతికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించారన్నారు. కర్షకులు, కార్మికులకు, అక్కచెల్లెమ్మలకు పెద్ద పీట వేస్తూ.. విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. మహిళలకు ఆస్తిలో సగభాగంతో పాటు.. 33శాతం రిజర్వేషన్ కల్పించి సమాజంలో స్త్రీలకు సరైన గుర్తింపును ఇచ్చిన ఏకైక పార్టీ టీడీపీ అని పల్లా వివరించారు.

### ప్రగతి కోసమే చంద్రబాబు తపన

ఆ తరువాత మన విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడు.. అన్న ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ, నవనిర్మాణ సమాజానికి పెద్దపీట వేస్తూ, నాడే విజన్ 2020 తో ఐటీ విప్లవాన్ని నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తీసుకు వచ్చి హైదరాబాద్‌ను ఐటీకి మేటిగా నిలిపారు. నేడు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి దాదాపు 30 లక్షలకు పైగా రైతులు బిడ్డలు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేస్తున్నారంటే అది చంద్రబాబు ముందు చూపు వల్లే. నేడు ప్రపంచాన్ని ఐటీ శాసిస్తోంది. రాబోయే రోజుల్లో ఏఐ ఏలుతుంది. ముందు చూపు లేని నాయకులు, మంచి సమాజాన్ని నిర్మిద్దామన్న ఆలోచనలు లేని నాయకులు వారి స్వాలాభాల కోసం ఆలోచిస్తే.. చంద్రబాబు నాయుడు మాత్రం ప్రతి నిత్యం ప్రజా సంక్షేమానికి, ప్రగతి కోసం పరితపిస్తారు. దీనికి ఉదాహరణే విజన్ - 2047 స్వర్ణాంధ్ర అని పల్లా స్పష్టం చేశారు.

### అబద్ధాలను నమ్ముకుంటే అధోగతే

ఉగ్రమూకల కంటే భయంకరమైన ఫేక్ నాయకులు నాడు బాబాయిని గొడ్డలి వేటుకు బలిచేసి.. అబద్ధాలను ప్రచారం చేసి అధికారం చేపట్టారు. దోపిడీయే ఏకైక ధ్యేయంగా పెట్టుకుని రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారు. దోచుకో, దాచుకో, తినుకో సుత్రాలతో దుష్ట చతుష్టయాలు రాష్ట్రంపై పడి.. ప్రకృతి వనరులతో పాటు ప్రజలను కూడా ఇష్టానుసారంగా దోచుకున్నారు. ప్రశ్నించిన ప్రజల పీకలు కోశారు. అందుకే వారికి గత ఎన్నికల్లో 11 సీట్లు మాత్రమే ఇచ్చి రాష్ట్ర ప్రజలు కర్రుతో కాల్చి వాతపెట్టినా ఫేక్ నేతల బుద్ధి మారడంలేదు. అబద్ధాలను ప్రచారం చేయడం ఆపడం లేదు. అబద్ధాలను నమ్ముకున్న నాయకులు ఎప్పటికైనా అధః:పాతాళంలోకి పడిపోవాల్సిందే. ఇప్పటికే ఆర్థిక నేరగాళ్లు ఒక్కొక్కరు కటకటాల్లోకి ప్రయాణం కడుతున్నారు. రాష్ట్రాన్ని నిలువుగా దోచున్న నేతలను ఉరితీసినా పాపంలేదు. చైనా లాంటి దేశంలో ఆర్థిక నేరగాళ్లకు ఉరిశిక్షలు వేస్తున్నారు. మన దేశంలో కూడా అటువంటి శిక్షలు అమలు చేస్తేనే దోపిడీ దారుల పీడ వదులుతుందని పల్లా అన్నారు.

### భావితరాల భవిష్యత్ కోసం..

నాయకుడు అనేవాడు ఫలాలతో నిండా మగ్గిన చెట్టులాంటి వాడు.. తన స్వార్థం కోసం ఆలోచించకుండా.. ఎదుటి వారి ఆకలి గురించి ఆలోచించి వారికి ఫలాలను అందించడమే తన కర్తవ్యంగా ముందుకు నడవాలి. అందులో ఉండే ఆనందమే తనకు ప్రజలు ఇచ్చే బలమై తనను మరింత ఉన్నత స్థితిలో నిలబెడుతుంది. అలాంటిది.. చెట్టే ఫలాలపై ఆశపడితే, ప్రయోజనం లేని చెట్టుగా భావించి ప్రజలే దానిని కూకటి వేళ్లతో పెకిలిస్తారు. ప్రజలు ఇచ్చే ఫలితం చాలా గొప్పది. ప్రతి నాయకుడు ఓర్పు, సహనంతో ముందుకు నడిస్తే సరైన సమయంలో సరైన ఫలితాన్ని, రాజకీయ గుర్తింపును పొందుతారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, సీఎం చంద్రబాబు ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి. భావితరాల భవిష్యత్ కోసం, ప్రగతి శీల సమాజం కోసం, నవ సమాజం కోసం టీడీపీ శ్రేణులు కంకణబద్ధులై పనిచేయాలి. దుర్మార్గాలు, దౌర్జన్యాలను ఎండగడుతూ.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలను తిప్పి కొడుతూ.. ఉద్వేగభరితమైన పోస్టులతో కాకుండా.. నైతికంగానే దుష్ట నేతలకు బుద్ధివచ్చేలా సమాధానాలు చెబుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం. ప్రజా రంజక పాలనకు ప్రతిఒక్కరం కలిసికట్టుగా పనిచేద్దాం. ప్రజలకు ఆదర్శంగా నిలుద్దామని పల్లా పిలుపు ఇచ్చారు.

# సరిహద్దుల్లో - మన జవాన్ వీరమరణం

- పాక్ కాల్పుల్లో శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన మురళీనాయక్ మృతి
- మూడు రోజుల క్రితమే నాసిక్ నుంచి జమ్ముకాశ్మీర్‌కు
- అమర జవాన్‌కు మంత్రుల నివాళి
- ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ




అమరావతి (చైతన్యరథం): జమ్ముకాశ్మీర్‌లో విధులు నిర్వర్తిస్తున్న శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాను సరిహద్దుల్లో జరిగిన కాల్పుల్లో వీరమరణం పొందారు. పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం, కల్లితండాకు చెందిన మురళీనాయక్ ప్రాణాలు కోల్పోయారు. సరిహద్దుల్లో జరిగిన కాల్పుల్లో ఆయన మృతి చెందినట్టు కుటుంబసభ్యులకు శుక్రవారం ఉదయం అధికారులు సమాచారం అందించారు. 2022లో అగ్నివీర్ జవాన్‌గా సైన్యంలో చేరిన మురళీ నాయక్ మూడు రోజుల క్రితం వరకు మహారాష్ట్రలోని నాసిక్‌లో విధులు నిర్వర్తించారు. భారత్ -పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్మీ అధికారులు ఆయనను నాసిక్ నుంచి జమ్ముకాశ్మీర్‌కు పిలిపించారు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున పాక్ మూకల కాల్పుల్లో ఆయన వీర మరణం పొందారు. ఈ సమాచారం తెలియటంతో తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. జవాను వీరమరణంపై రాష్ట్ర మంత్రులు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సవిత



వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత శుక్రవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ప్రభుత్వం తరఫున రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టారు. గోరంట్ల ప్రధాన సర్కిల్‌లో వీర జవాన్ విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మురళీ నాయక్ అంత్యక్రియల్లో పాల్గొంటామని చెప్పారు.

## జోహార్ మురళీనాయక్: మంత్రి అనగాని



పాకిస్తాన్ కాల్పుల్లో మురళీ నాయక్ వీర మరణం పొందడం తీవ్ర ఆవేదన కలిగించిందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖల మంత్రి, సత్యసాయి, తిరుపతి జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ సంతాపం వ్యక్తం చేశారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన మురళీ నాయక్ వీరమరణం తెలుగు ప్రజలకే కాక దేశ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. మురళీ నాయక్ ప్రదర్శించిన ధైర్యసాహసాలకు బిగ్ సెల్యూట్ చేస్తున్నానన్నారు. మురళీ నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నాను. మురళీ నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. మురళీ నాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

## తీవ్రంగా కలిచివేసింది: మంత్రి అచ్చెన్నాయుడు



వీరజవాన్ మురళీ నాయక్ మృతి పట్ల రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్ మృతి తీవ్రంగా కలిసి వేసిందన్నారు. దేశ ప్రజలందరూ ఆయన మృతికి నివాళులర్పిస్తున్నారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## వీరుడి త్యాగం మరువలేనిది: మంత్రి అనిత




పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో మురళీ నాయక్ వీరమరణం పొందడం బాధాకరమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సంతాపం వ్యక్తం చేశారు. దేశ రక్షణ కోసం మురళీ నాయక్ చేసిన త్యాగం చిరస్థాయిగా నిలిచిపోతుంద న్నారు. మురళీ నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను ప్రజలు ఎన్నటికీ మరిచిపోరన్నారు.

## ఈ త్యాగంతో చరిత్ర పుటల్లోకి: మంత్రి డోలా



పాక్ కాల్పుల్లో రాష్ట్రానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ మృతి చెందడం బాధాకరమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



సంతాపం వ్యక్తం చేశారు. మురళీ నాయక్ దేశం కోసం వీరమరణం పొంది చరిత్ర పుటల్లోకి ఎక్కారన్నారు. ఆయన చూపిన పోరాట పటిమకు యావత్ దేశం మొత్తం గర్విస్తోందన్నారు. ఆయన మృతికి భారతీయులంతా నివాళులర్పిస్తున్నారన్నారు. మురళీ నాయక్ ఆత్మకు శాంతికి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## యావత్ దేశం గర్విస్తోంది: మంత్రి ఆనం



పాకిస్తాన్ కాల్పుల్లో రాష్ట్రానికి చెందిన వీరజవాన్ మురళీ నాయక్ వీరమరణంపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన మురళీ నాయక్ సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. దేశ రక్షణలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యావత్ దేశం గర్విస్తోందన్నారు. మురళీ నాయక్ ఈ త్యాగంతో చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు.

## నీ ధైర్యం దేశానికే స్ఫూర్తిదాయకం: మంత్రి జనార్దన్ రెడ్డి



దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలర్పించిన అమర వీరుడు మురళీ నాయక్‌కు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నివాళులర్పించారు. సరిహద్దుల్లో మురళీ నాయిక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలు దేశ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. వీరుడి త్యాగం వృథా కాదన్నారు. మురళీ నాయిక్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది: మంత్రి పార్థసారథి



రాష్ట్రానికి చెందిన వీరజవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందటం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి సంతాపం వ్యక్తం చేశారు.
ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీనాయక్ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందన్నారు.

## వీరుడా.. సెల్యూట్: మంత్రి సత్యకుమార్




జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో పాకిస్తాన్ సేనలతో తలపడుతూ వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు సెల్యూట్ చేస్తున్నానని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానన్నారు. దేశరక్షణ కోసం పాకిస్తాన్ మూకలతో పోరాడుతూ అసువులు బాసిక వీర సైనికుడు మురళీనాయక్‌కు నివాళులర్పించారు. ఆయక కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి సానుభూతిని తెలియజేశారు.
మురళీ నాయక్ అంత్యక్రియలకు హాజరవుతానని తెలిపారు. ఇలాఉంటే మన దేశం పై తరచుగా టెరర్రిస్టు దాడలకు పాల్పడుతున్న పాకిస్తాన్‌కు ఆజన్మాంతం గుర్తుండేలా ఈ సారి మన రక్షణ రణాలు తగు ప్రతీకార చర్యలు చేపడతాయని మంత్రి విశ్వాసం వ్యక్తం వేశారు. పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెబుతున్న ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రి సత్యకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# పాకిస్థాన్ పీచమణచాలి

- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల ఉద్ఘాటన
- అమర జవాన్ మురళీనాయక్‌కు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘన నివాళి



అమరావతి (చైతన్యరథం): జమ్మూకాశ్మీర్‌లో విధులు నిర్వర్తిస్తూ పాక్ మూకలు జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాను మురళీ నాయక్‌కు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసిన నేతలు.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ ఉగ్రవాదులను పెంచిపోషిస్తూ.. అమాయకుల ప్రాణాలను బలిగొంటున్న పాకిస్థాన్ పీచమణచాలని.. ఈ యుద్ధంలో ప్రధాని మోదీకి యావత్ భారతావని అండగా ఉంటుందని ఉద్ఘాటించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేష్.. కేంద్ర ప్రభుత్వానికి పూర్తి మద్దతు తెలిపారన్నారు. ఉగ్రవాదంపై ఎటువంటి చర్యలు చేపట్టినా ప్రతి పౌరుడు మద్దతు తెలిపాలని కోరారు. ఉగ్రవాదులపై పోరాడుతూ.. వీరమరణం పొందిన మురళీ నాయక్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం, టీడీపీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ధారూనాయక్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## 24 విమానాశ్రమాలు 15 వరకు మూసివేత

న్యూఢిల్లీ: భారత్-పాక్ నడుమ ఉద్రిక్తతల నేపథ్యంలో ఉత్తర, పశ్చిమ భారత్‌లోని పలు విమానాశ్రయాలను ఈ నెల 15 వరకు మూసివేయనున్నారు. శ్రీనగర్, చండీగఢ్, సహా మొత్తం 24 ఎయిర్‌పోర్టుల్లో పౌర విమానాల రాకపోకలను నిలిపివేశారు. తొలుత ఈ నెల 10 వరకు రాకపోకలపై ఆంక్షలు ఉండగా.. తాజాగా మరో ఐదు రోజులు పొడిగించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా ఆయా ఎయిర్‌పోర్టులకు రాకపోకలు రద్దు చేసినట్లు విమానయాన సంస్థలు ప్రకటించాయి. ఈ క్రమంలోనే జమ్మూ, చండీగఢ్‌లో చిక్కుకున్న విమాన ప్రయాణికుల కోసం రైల్వేశాఖ 4 ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది.



చండీగఢ్, శ్రీనగర్, అమృత్‌సర్, లూథియానా, భుంటార్, కిషన్‌గఢ్, పాటియాలా, సిమ్లా, ధర్మశాల, భటిండా, జైసల్మేర్, జోధ్‌పూర్, లేహ్, బికనీర్, పఠాన్‌కోట్, జమ్మూ, జామ్‌నగర్, రాజ్‌కోట్, భుజ్ తదితర విమానాశ్రయాలను మూసివేసినట్లు పౌర విమానయాన శాఖ ప్రకటించింది. ఈ మేరకు నోటిఫికేషన్ వెలువడగానే ఎయిరిండియా 'ఎక్స్' వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. ప్రయాణికులకు ఉచితంగా టిక్కెట్లు రీషెడ్యూల్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొంది. ఒకవేళ రద్దు చేసుకుంటే.. పూర్తి రీఫండ్ చెల్లిస్తామని తెలిపింది. ఇండిగో సైతం ఇదే తరహా ప్రకటన వెలువరించింది.

మరోవైపు భద్రతా ప్రోటోకాల్స్ వల్ల ఢిల్లీ విమానాశ్రయంలో విమాన సేవలపై ప్రభావం పడిందని ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య మొత్తం 60కు పైగా దేశీయ విమానాల రాకపోకలు, 4కు పైగా అంతర్జాతీయ సర్వీసులను రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీగా కావలి గ్రీష్మ ప్రమాణం



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యురాలుగా ఇటీవల ఎంపికైన కావలి గ్రీష్మ ప్రమాణం చేశారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలోని శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషన్ రాజు ఛాంబర్‌లో ఆమెతో ఎమ్మెల్సీగా ప్రమాణం చేయించారు. అనంతరం శాసన మండలి నియనిబంధనలకు సంబంధించిన కిట్‌ను ఎమ్మెల్సీ గ్రీష్మకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర, గ్రీష్మ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ డ్రోన్ దాడులకు తెగబడ్డ పాక్

## తిప్పికొట్టిన భారత బలగాలు

న్యూఢిల్లీ: పాకిస్థాన్ మరోసారి కవ్వింపు చర్యలకు దిగింది. వరుసగా రెండో రోజు శుక్రవారం రాత్రి దుశ్చర్యకు దిగింది. భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని సరిహద్దు వెంట పాక్ సైన్యం కాల్పులకు తెగబడింది. మరోసారి కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘించిన పాకిస్తాన్.. తాజాగా జమ్మూ, సాంబా, పఠాన్ కోట్ సెక్టార్లలో డ్రోన్లతో దాడికి యత్నించింది. ఇక పాకిస్తాన్ డ్రోన్లను భారత బలగాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి.


కశ్మీర్‌లోని యురి సెక్టార్‌లో మరోసారి పాక్ సైన్యం కాల్పులకు పాల్పడింది. ఎల్‌వోసీ వెంబడి కాల్పులు, భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు స్థానికులు తెలిపారు. సరిహద్దుల వెంబడి సైరన్లు మోగించారు. జమ్మూ, అక్నూర్, జైసల్మేర్, అంబాలా, పంచకులలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పలు ప్రాంతాల్లో బ్లాక్ అవుట్ పాటిస్తున్నారు.

ఇలాఉంటే జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా .. తాను ఉన్న చోట నుండి అడపాదడపా పేలుళ్ల శబ్దాలు వినబడుతున్నాయని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ పోస్టుతో పాటు చీకట్లో ఉన్న నగరానికి సంబంధించిన చిత్రాన్ని కూడా ఆయన పోస్ట్ చేశారు. ఇప్పుడు జమ్మూలో బ్లాక్‌అవుట్. నగరం అంతటా సైరన్‌లు వినబడుతున్నాయి అని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. జమ్మూతో పాటు చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక విజ్ఞప్తి, దయచేసి వీధులకు దూరంగా ఉండండి, ఇంట్లో లేదా రాబోయే కొన్ని గంటలు మీరు హాయిగా ఉండగలిగే దగ్గరి ప్రదేశంలో ఉండండి. పుకార్లను నమ్మకండి, ఆధారాలు లేని లేదా ధృవీకరించని కథనాలను వ్యాప్తి చేయవద్దు అని ప్రజలకు సీఎం సూచించారు.



జమ్మూ, సాంబా, పఠాన్‌కోట్‌తో పాటు అమృత్‌సర్, ఫిరోజ్‌పూర్, హోషియార్పూర్, గురుదాస్‌పూర్, తరణ్ తరణ్ లక్ష్యంగా డ్రోన్ దాడులకు తెగబడింది. అయితే, దాయాది డ్రోన్ దాడుల్ని భారత సైన్యం దీటుగా తిప్పికొడుతోంది. జమ్మూ నగరం వ్యాప్తంగా సైరన్లు మోగాయి. తనకూ పేలుళ్ల శబ్దాలు వినిపించాయని జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా 'ఎక్స్'వేదికగా ప్రకటించారు. జమ్మూ, పరిసర ప్రాంత ప్రజలు వీధుల్లోకి రావొద్దని, ఇళ్లకే పరిమితం కావాలని ఆయన సూచించారు. వదంతులను పట్టించుకోవద్దని, ఆధారాలు లేని, ధ్రువీకరించని సమాచారాన్ని వ్యాప్తి చేయొద్దని పిలుపునిచ్చారు. మరోవైపు, నియంత్రణ రేఖ వెంబడి పాక్ రేంజర్లు భారీగా కాల్పులకు తెగబడ్డారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా దేశంలోని పలు ప్రాంతాల్లో బ్లాక్అవుట్ ప్రకటించారు. జమ్మూ డివిజన్ ఉదంపూర్‌లో పూర్తిగా బ్లాక్ అవుట్ పాటించారు. ఆ ప్రాంతంలో భారీగా సైరన్ శబ్దాలు వినిపిస్తున్నాయి. జమ్మూ, అఖ్నూర్, జైసల్మేర్, హరియాణాలోని అంబాలా, పంచకుల, పంజాబ్‌లోని ఫిరోజ్పూర్ సహా అనేక సరిహద్దు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

చైతన్యరథం



# తిరుమలలో మాక్‌డ్రిల్

తిరుపతి (చైతన్యరథం): భారతదేశం, పాకిస్థాన్ మధ్య యుద్ధవాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఇటు ప్రజలను, అటు భద్రతా దళాలను అప్రమత్తం చేసేందుకు తిరుమలలో మాక్ డ్రిల్ కార్యక్రమం జరిగింది. జిల్లా ఎస్పీ వీ హర్షవర్ధన్ రాజు అదేశాలతో ఆక్టోపస్, సివిల్ పోలీసులు, ఏఆర్ పోలీసు బలగాలు, బాంబ్ డిస్పోజ్ టీంలు, డాగ్ స్క్వాడ్, టీటీడీ నిఘా మరియు భద్రత విభాగానికి చెందిన 130 మంది నాలుగు బృందాలుగా విడిపోయి ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే ప్రజలను ఎలా రక్షించాలనే దానిపై శుక్రవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. భక్తుల్లో ధైర్యాన్ని నింపేలా ముందస్తు జాగ్రత్తగా మాక్ డ్రిల్ నిర్వహించి తిరుమలలో శ్రీవారి ఆలయం, కాటేజీలు, జీఎంసీ టోల్ గేట్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వంటి రద్దీ ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించడంతో పాటు బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. తిరుమలకు వచ్చే వాహనాలను, మఠాలు, అతిథి గృహాలు, శ్రీవారిమెట్లు, స్థానిక నివాస ప్రాంతాల్లోనూ తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల డీఎస్పీ విజయ్ కుమార్, ఆక్టోపస్ డీఎస్పీ విశ్వనాథం, టీటీడీ వీజీఓ సురేంద్ర, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




















# గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులకు రూ.156 కోట్లు

- ఆ ప్రాంతాల్లో ఐసీడీఎస్ కార్యక్రమాల అనుసంధానం
- అన్ని పాఠశాలల్లో కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి చర్యలు
- గిరిజన, మహిళా శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి
- ఐటీడీఏ, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సమీక్ష



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలోని అన్ని గిరిజన గ్రామాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రోడ్లను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని గిరిజన సంక్షేమం, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. రాష్ట్రంలోని తొమ్మిది ఐటీడీఏ పీవోలు, ఇతర లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులతో కలిసి మంత్రి శుక్రవారం విజయవాడలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. అనం తరం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జూన్‌లో పాఠశాలలు ప్రారం భించే నాటికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తో రూ.156 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. 4,000కు పైగా గిరిజన గ్రామాల్లోని ప్రజలకు తాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని, ఇప్పటికే దాదాపు మెజారిటీ గ్రామాల్లో తాగునీరు అందించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, సాగునీరు, రోడ్లు ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. అందుకనుగుణంగా చర్యలు తీసుకోవడంతో పాటు కూటమి ప్రభు త్వం వచ్చిన తర్వాత తీసుకున్న చర్యలను ఈ సమీక్షలో చర్చించినట్లు చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాల్లో కూడా ఐసీడీఎస్ కార్యక్రమాలను అనుసంధానం చేస్తు న్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించేలా చర్యలు చేపట్టామన్నారు.

2,000 అంగన్‌వాడీ కేంద్రాలు, 1268 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్నాయన్నారు. వీటి ద్వారా గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహా రం అందిస్తున్నామన్నారు. పూరిళ్లలో ఉన్న వారికి పక్కా ఇళ్లు కట్టించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారన్నారు. గ్రామాల్లో 3 సెంట్లు, మున్సిపాలిటీల్లో 2 సెంట్ల స్థలం ఇచ్చి అందులో పక్కా ఇళ్ల నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాడేరు, శ్రీశైలం ప్రాంతాల్లో ఎక్కువగా గిరిజనులు ఉన్నట్టు గుర్తించామన్నారు. కొందరు గిరిజనులకు ఆధార్, రేషన్‌కార్డులు లేవని అలాంటి వారందరికీ ప్రత్యేక డ్రైవ్ పెట్టి ఇప్పించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ప్రపంచ ప్రసిద్ధి చెందిన అరకు కాఫీని ఈ ఏడాది లక్ష ఎకరాల్లో సాగు చేస్తున్నామని, ప్రత్యేకంగా వ్యవసాయం, ఉద్యాన పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. గిరిజన ప్రాంతాల్లో వైద్యులను నియమించినా నివాసం ఉండటం లేదని.. అక్కడే ఉండేలా చర్యలు తీసుకుని మంచి వైద్యం అందించబోతున్నామన్నారు. గిరిజన గ్రామాల్లో యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. గర్భిణులకు ఉపయోగపడే విధంగా బర్త్ వెయిటింగ్ హాల్స్ ఏర్పాటు చేశామన్నారు. మెగా డీఎస్సీలో 2 వేలకు పైగా ఉద్యోగాలు గిరిజనుల కు ఉన్నాయన్నారు. జీవో నెంబర్ 3 గురించి గత ప్రభుత్వం పట్టించుకోలే దని, అందుకే సుప్రీంకోర్టు ఆ జీవోను కొట్టివేసింద న్నారు. దాని స్థానంలో గిరిజనుల హక్కులు కాపా డేందుకు మరో జీవో ఎలా తీసుకురావాలో ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. రాష్ట్రంలో తొమ్మిది ఐటీడీఏ లు ఉన్నాయని, విజయవాడ, నెలూరు ఐటీడీఏల్లో గిరిజన ప్రాంతా లు లేకపోవడం వల్ల వాటిని అధికారికంగా చూపించలేకపోతున్నామని తెలిపారు.

# బీఆర్‌ఏజీసీఈటీ సెట్ ఫలితాల విడుదల

- అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు పోటీ
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు
- మంత్రి డోలా



విజయవాడ (చైతన్యరథం): ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ కార్యాలయంలో బీఆర్‌ఏజీసీఈటీ(బీఆర్ అంబేద్కర్ గురుకులాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్) -2025 ప్రవేశ పరీక్ష ఫలితాలను సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాల వీరాం జనేయ స్వామి శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఈ ఏడాది ఏప్రిల్ 13న బీఆర్ ఏజీసీఈటీ-2025ను నిర్వహించడం జరిగిందన్నారు. 5వ తరగతిలో 15,020 సీట్లకు 39,281 మంది (నిష్పత్తి 1:2.18) దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరానికి 13,680 సీట్లు అందుబాటులో ఉండగా 40,792 మంది(నిష్పత్తి 1:2.39) దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ప్రవేశ పరీక్షలను ఆన్‌లైన్ విధానం ద్వారా అత్యంత పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. 5వ తరగతి ప్రవేశ పరీక్ష లో మొదటి మూడు స్థానాల్లో కర్నూలు జిల్లాకు చెందిన కడవల సుమతి 49మార్కులతో ప్రథమ స్థానం, అనకాపల్లికి చెందిన వియ్యపు శరత్ 48మార్కులతో ద్వితీయ స్థానం, కర్నూలు జల్లాకు చెందిన బోయ విద్య 48 మార్కులతో తృతీయస్థానంలో నిలిచారని తెలిపారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్స రం ప్రవేశ పరీక్షలో విశాఖపట్నం జిల్లాకు చెందిన రఘుపతి గీతిక 92.5 మార్కు లతో మొదటి స్థానం, కర్నూల్ జిల్లాకు చెందిన ఈపూరు సుహృతి 91.25 మార్కుల తో ద్వితీయస్థానం, పిజరి హసీనా 90.5 మార్కులతో తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారని వివ రించారు. ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మంత్రి అభినందనలు తెలిపారు.

**ప్రతినెలా కెరీర్ గైడెన్స్‌పై అవగాహన**

అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు అధిక సంఖ్యలో విద్యార్థులు పోటీ పడటం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో గురుకులాల్లో సీట్లు పెంచాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని గురుకులాల్లో అత్యుత్తమ బోధన అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గురుకులాల్లో ఇకపై ప్రతినెలా కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన పెంచేలా ఒక క్లాస్ నిర్వహించాలన్న నిర్ణయం అమలు చేయనున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిలిపివేసిన కాస్మోటిక్ కిట్లను ఇకపై ప్రతినెలా అందిస్తామన్నారు. అలాగే ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్, ట్రంక్ బాక్స్, ప్లేట్, గ్లాస్, దుప్పట్లు, కార్పెట్, టవల్, స్టేషనరీ తదితర ఏమినిటీస్ ప్రతి ఏడాది అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు అత్యవస రమైన పరిస్థితుల్లో వైద్య సదుపాయం, విషమ పరిస్థితుల్లో ఆర్థిక సహాయం సమకూ ర్చడానికి రూ.5 కోట్లతో నిధి ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలోని వంద పాఠశాలల్లో రూ.10 కోట్లతో అధునాతన కిచెన్‌లను అప్‌గ్రేడ్ చేసి విద్యార్థులకు పరిశు భ్రమైన, నాణ్యమైన భోజన వసతికి మెకనైజేషన్ ఆఫ్ కిచెన్‌కు చర్యలు తీసుకున్నామని తెలిపా రు. అలాగే ప్రతి విద్యార్థికి రెండు జతల నైట్ డ్రెస్‌లు అందిస్తున్నామన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో మూడు ఎక్సలెన్స్ సెంటర్లు ఉండగా వాటిని 10కి పెంచుతు న్నామన్నారు. పదవ తరగతి, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎక్సలెన్స్ సెంటర్ల ద్వారా మరింత మెరుగైన శిక్షణ అందించనున్నామన్నారు. ఈ సమావేశం లో సెక్రటరీ వి.ప్రసన్న వెంకటేష్, అడిషనల్ సెక్రటరీ కె.సునీల్ రాజ్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఎన్.సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



# నిడదవోలులో మెగా జాబ్‌మేళా

- 2000 మందికి పైగా ఉద్యోగావకాశాలు
- త్వరలో మరిన్ని జాబ్‌మేళాల నిర్వహణ
- పర్యాటక, సాంస్కృతిక మంత్రి కందుల దుర్గేష్

నిడదవోలు (చైతన్యరథం): రాష్ట్రంలోని నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం ఉద్యోగా వకాశాలు కల్పిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ యువతకు భరోసానిచ్చారు. శుక్రవారం నిడదవోలు వెలగపూడి దుర్గాంబ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వికాస జేకేసీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. మెగా జాబ్‌మేళాకు దాదాపు 42 కంపెనీలు హాజరయ్యాయని, ఆయా కంపెనీల్లో 2000 కు పైగా ఉద్యోగాల కల్పనకు అవకాశముందన్నారు. ఐటీ రంగానికి చెందిన కంపెనీలు అధికంగా వచ్చాయని, మలి విడతలో జరిగే జాబ్‌మేళాలో టూరిజం, అతిథ్య రంగాలకు సంబంధించిన కంపెనీలను ఆహ్వానిస్తామన్నారు. అప్పుడు హెూటల్, హాస్పిటాలిటీ మేనే జ్‌మెంట్ చదివిన యువతకు ఉద్యోగావ కాశాలు లభిస్తాయన్నారు. ఈ మధ్య కాలంలో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇన్ టూరిజం కోర్సులు ప్రవే శపెట్టారని గుర్తుచేశారు. కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పేందుకు ఆన్ గోయింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేస్తే బాగుంటుందని వికాస సంస్థను కోరానని, అందుకు వారు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి మల్టీ నేషనల్ కంపెనీలతో చర్చించి శిక్షణ ఇచ్చే వారిని తీసు కువస్తామని చెప్పినట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమం కోసం తాము వసతి సౌకర్యం కల్పి స్తామని తెలిపారు. వికాస్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ జాబ్‌మేళాలో ఎంపికైన అభ్యర్థులకు మంత్రి చేతులమీదుగా నియామక పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ కూటమి ప్రభు త్వంలో యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వికాస పీడీ కె.లచ్చారావు, జిల్లా నైపుణ్యా భివృద్ధి సంస్థ అధికారి జీవీడీ మురళి, ఎస్వీఆర్‌కే బాలుర కళాశాల ప్రిన్సిపల్ కె.జ్యోతి, ఎస్వీడీ మహిళా కళాశాల ప్రిన్సిపల్ రుద్ర, కూటమి నాయకులు పి.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదానికి పరిష్కారం

- ప్రధాని మోదీకి, భారత సైన్యానికి సెల్యూట్
- మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి (చైతన్యరథం): భారతదేశంతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో ఇప్పుడు పాకిస్థాన్‌కు అర్థమయిందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.

ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు ఇండియన్ ఆర్మీ తగిన బుద్ధి చెప్పిందన్నారు. ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాద అంతానికి శాశ్వత పరిష్కార దిశగా అడుగులు పడనున్నాయన్నారు.

సిందూర్ ఆపరేషన్‌తో భారత దేశ సైన్యం సత్తా ఏమిటనేది ప్రపంచ దేశాలకు తెలిసిందిదన్నారు. ఈ ఆపరేషన్‌తో శత్రు దేశానికి వణుకు పుట్టిందన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి, భారత దేశ సైనానికి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు.



# అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు టీడీపీ

**కార్యకర్తల సంక్షేమంపై చంద్రబాబు, లోకేష్ శ్రద్ధ**
**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**ఓటర్ల జాబితాను ఆరునెలలకోసారి పరిశీలించాలి**
**మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**



మంగళగిరి (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు టీడీపీ అని, కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లోనే గ్రామాల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో కార్యకర్తల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం అన్న ఎన్టీఆర్ పార్టీ స్థాపించారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి ఒక ప్రభం జనం సృష్టించారు. పేదలకు మొదటిసారి పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు ఇచ్చిన ఘనత టీడీపీదే. నాడు సంక్షోభంలో కాంగ్రెస్ దుష్టశక్తి నుంచి పార్టీని చంద్రబాబు కాపాడారని పేర్కొన్నారు. యువగళం పాదయాత్రతో వైసీపీ అరాచకాలు ఎండగడుతూ కార్యకర్తల్లో లోకేష్ కొత్త ఉత్సాహం నింపారు.. అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు టీడీపీ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లోనే గ్రామాల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలు చేపట్టామని వివరించారు. టీడీపీ ప్రభుత్వం రావడం వల్లే రాష్ట్రంలో పెద్దఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతోందని ప్రజలు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యకర్తల వల్లే నేతలకు పదవులు వరిస్తాయని, కార్యకర్తల సంక్షేమంపై పార్టీ అధినేత చంద్రబాబు, లోకేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. కార్యకర్తలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే పార్టీ అధిష్టానం దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.



రాజకీయ నాయకులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ అన్నీ ఓటర్ జాబితానే..కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జ్‌లు ప్రతి ఆరునెలలకోసారి ఓటరు జాబితాను పరిశీలించాలని సూచించా రు. గత ఐదేళ్లు రాష్ట్రాన్ని దోచుకునేందుకు వైసీపీ చేయని కుట్రలు లేవు..జగన్ చేసిన మోసాలు, పాపాలకు ఇప్పటికే ప్రజాకోర్టులో శిక్ష పడిందని వ్యాఖ్యానించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, చింతలపూడి నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన యువత అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- గిరిజన యువత క్రీడల్లో రాణించడమే ధ్యేయం**
**- క్రీడాసదుపాయాల కల్పనకు శాప్ చర్యలు**
**- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు స్పష్టీకరణ**



అరకు (చైతన్యరథం): గిరిజన యువత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రణాళికాబద్ధంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో క్రీడల అభివృద్ధికి స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తుందని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లోని యువతీయువకులను క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో అరకు నియోజకవర్గంలోని డుంబ్రిగుడ మండలం అంజోడా గ్రామంలో ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు కేటాయించిన 26.34 ఎకరాల స్థలంతోపాటు అరకులోని ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్‌ను అరకు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి సీవేరి దన్నుదొర, అల్లూరి జిల్లా డీఎస్డీఓ ఏ.జగన్‌మోహన్‌రావు, అరకు ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ పీఎస్ఎన్.మూర్తితో కలిసి శుక్రవారం రవినాయుడు పరిశీలించారు. ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్‌కు కేటాయించిన స్థలం స్థితిగతులు, పూర్వాపరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల నుంచి క్రీడాకారులను తయారుచేయడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సీఎం చంద్రబాబునాయుడు ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్‌కు కేటాయించిన స్థలాన్ని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురిచేందన్నారు. దాని కారణంగా ఐదేళ్లుగా క్రీడాకారులకు ఉపయోగపడాల్సిన భూమి నిరుప యోగంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో క్రీడలకు పూర్వవైభవం చేకూరుతుందని, శాప్ ఛైర్మన్‌గా ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం తక్షణమే దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సమర్పించడంతోపాటు స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు ఆర్థిక వనరులపై అధ్యయనం చేయాలన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ సహకారంతో స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. స్థానిక యువత ఆసక్తులకు అనుగుణంగా క్రీడలను ప్రోత్సహించేందుకు అవసరమైన అత్యుత్తమ క్రీడావసతులను కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ముఖ్యంగా స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు దాతల సహకారం అవసరమని, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, క్రీడా ఔత్సాహి కులు ట్రైబల్ ఏరియాలో క్రీడసదుపాయాలను కల్పించేందుకు ముందుకురావా లని విజ్ఞప్తి చేశారు. సీఎం చంద్రబాబు ముందు చూపుతోనే క్రీడల అభివృద్ధికి సైతం పీ-4విధానాన్ని అమలు చేయాలని సూచిం చారన్నారు.

**గిరిజన ప్రాంతాల్లో పర్యటించిన తొలి శాప్ ఛైర్మన్..**

గిరిజన ప్రాంతమైన అల్లూరి జిల్లాలో క్రీడలను, క్రీడాకారులను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో అరకు నియోజకవర్గానికి విచ్చేసిన శాప్ ఛైర్మన్‌కు పలువురు క్రీడాకారులు, తెలుగుయువత, టీడీపీ నాయకులు, గిరిజన నాయకు లు పెద్దఎత్తున స్వాగతం పలికారు. గిరిజన యువకులు క్రీడల్లో రాణిస్తున్నప్ప టికీ సరైన క్రీడాసదుపాయాలు లేవని, ఈ విషయంపై ఏ శాప్ ఛైర్మన్ కూడా ఎన్నడూ ఆలోచించలేదని పలువురు స్థానికులు వాపోయారు. దానికి భిన్నంగా క్రీడల అభివృద్ధికి గిరిజన ప్రాంతంలో పర్యటించిన తొలి శాప్ ఛైర్మన్ రవినా యుడన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సీవేరి అబ్రహం, జెడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ కొట్యాడ అప్పారావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు శెట్టి బాబూ రావు, ఎస్ఏ రెహ్మాన్, టీడీపీ నాయకులు కామేశ్వరరావు, దయానిధి, తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

- **రోడ్ల నిర్మాణంలో నాణ్యతపై అధికారుల పర్యవేక్షణ ఉండాలి**
- **పంచాయతీరాజ్ రోడ్ల కోసం రూ.24 కోట్లతో అంచనాలు**
- **సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో మంత్రి గొట్టిపాటి రవికుమార్**
- **33 మందికి రూ.34.77 లక్షల చెక్కులు అందజేత**



అద్దంకి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తోందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. అద్దంకి నియోజకవర్గంలోని 33 మంది లబ్ధిదారులకు రూ. 34.77 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శుక్రవారం చిలకలూరిపేట లోని తన క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సరే పేద ప్రజల పాలిట కూటమి ప్రభుత్వం ఆపన్న హస్తంగా నిలుస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూనే .. మరో పక్క గుండె, కేన్సర్, కిడ్నీ వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తోందని తెలిపారు. అంతే కాకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ఆపరేషన్ల నిమిత్తం సమయానికి ఎల్ఓసీలు అందజేస్తూ వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజల కష్టాల్లో అండగా నిలిచే నిజమైన మానవీయ ప్రభుత్వమని పేర్కొన్నారు.

**రోడ్ల పనుల పరిశీలన**

అనంతరం అద్దంకి పరిధిలో జరిగే బీటీ రోడ్ల నిర్మాణ పనులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలో జరిగే రోడ్ల నిర్మాణం, నాణ్యత విషయంలో అధికారుల పర్యవేక్షణ తప్పక ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరు, నాణ్యతపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు రోడ్ల నాణ్యత పర్యవేక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దమ్ము చక్రాల వాహనాల వలన రోడ్లు ధ్వంసం అవుతున్నాయని అన్నారు. ఈ విషయంలో సంబంధిత ప్రాంత ప్రజలే బాధ్యతగా తీసుకుని వాహనాల రాకపోకలను కట్టడి చేయాలని కోరారు. తమ ప్రాంత రోడ్లు బాగుండాలంటే దమ్ము చక్రాల వాహనాలను రోడ్లపైకి అనుమతించకుండా అధికారులతో పాటు స్థానికులు కూడా చూడాలన్నారు. అదే విధంగా పంచాయితీరాజ్ రోడ్ల నిర్మాణాలకు సంబంధించి సుమారు రూ.24 కోట్లతో అంచనాలు రూపొందించి నిధుల కోసం సంబంధిత శాఖకు పంపామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. రాబోయే రోజుల్లో అన్ని ప్రాంతాల్లోనూ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టి ప్రజలకు పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు.

## విశాఖలో వాటర్ స్పోర్ట్స్‌కు పూర్వవైభవం

**శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు - జల క్రీడల శిక్షణ శిబిరం ప్రారంభం**



విశాఖపట్టణం(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విశాఖ రుషికొండ ప్రాంతంలో నిర్వీర్యమైన వాటర్ స్పోర్ట్స్‌కు పూర్వవైభవం చేకూరుస్తున్నా మని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. రుషికొండలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో కెనాయింగ్ అండ్ కయాకింగ్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంపును శుక్రవారం ఆయన ప్రారంభిం చారు. తొలుత వాటర్ స్పోర్ట్స్ నిర్వహిస్తున్న డీఎస్ఏ ల్యాండ్ పరిశీలన అనంతరం కయా కింగ్ క్రీడాకా రులతో కలిసి బోట్ రేసింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన క్రీడాకారులతో మాట్లాడుతూ విశాఖ వేదికగా వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధి చేయాలని 2002లోనే అప్పటి సీఎం చంద్రబాబు భావించారని, తక్షణమే ఆచరణలో పెట్టడంతో పాటు 2019 వరకూ సమర్థవంతంగా వాటర్ స్పోర్ట్స్ నిర్వహించామన్నారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం హయాంలో జగన్‌రెడ్డి కారణంగా వాటర్ స్పోర్ట్స్ నిర్వీర్యమైందన్నారు.

డీఎస్ఏ పరిధిలోని వాటర్ స్పోర్ట్స్ నిర్వహణకు కేటాయించిన స్థలాన్ని సైతం సైకో జగన్ కబ్జా చేసి ఆక్రమణలకు పాల్పడటం దారుణమన్నారు. కూటమి రాకతో వాటర్ స్పోర్ట్స్‌కు పూర్వవైభవం చేకూరుస్తున్నామని, శాప్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక వాటర్ స్పోర్ట్స్ సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే రుషికొండలోని డీఎస్ఏ స్థలాన్ని స్వాధీనం చేసు కోవాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. సీఎం చంద్రబాబు సహ కారంతో విశాఖలో వాటర్ స్పోర్ట్స్‌ను అభివృద్ధి చేస్తున్నామని, అతి త్వరలోనే అత్యుత్తమ క్రీడావసతులు కల్పిస్తు న్నామన్నారు. డీఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా వాటర్ స్పోర్ట్స్‌లో విశాఖ నుంచి అంతర్జాతీయ క్రీడాకారులు రాణించాలని సూచించారు. అలాగే కెనాయింగ్ అండ్ కయాకింగ్‌లో ఉన్న 11 క్రీడలను విశాఖలో నిర్వహిం చేందుకు చర్యలు చేపడుతు న్నట్లు వివరించారు. వాటర్ స్పోర్ట్స్‌లో రాణించే క్రీడాకారులకు భద్రతా దళాల్లోనూ మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. రానున్న రోజుల్లో వాటర్ స్పోర్ట్స్ పేరు చెబితే విశాఖపట్టణమే గుర్తొచ్చేలా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీవో జూన్, కెనాయింగ్ అండ్ కయాకింగ్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ బలరామ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వాలతో కార్యకర్తలకు భరోసా : కూన రవికుమార్

ఆమదాలవలస (చైతన్యరథం): దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని సభ్యత్వ భరోసా తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు ఉందని ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. పట్టణంలోని 9, 10, 11 వార్డుల్లో ఇటీవల సభ్యత్వం తీసుకున్న టీడీపీ కార్యకర్తలకు ఆయన గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రవికుమార్ ఇంటింటికీ వెళ్లి కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్యకర్తలకు అన్ని విధాలుగా ఆదుకోవాలనే ఆలోచనతో బీమా ఏర్పాటు చేశారని తెలిపారు.

**క్రీడల్లో రాణిస్తే కీర్తి ప్రతిష్ఠలు**

యువత విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుకోవచ్చునని ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. పురుషోత్తపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కిల్లి అప్పలనాయుడు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ... క్రీడలతో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, టీడీపీ నాయకులు అంబళ్ల రాంబాబు, తాడేల రాజారావు, కిల్లి సిద్ధార్థ, కిల్లి లక్ష్మణరావు, శేషు, లక్ష్మి, గోవింద, జగన్ పాల్గొన్నారు.



## ఉగ్రవాదం అంతం కావడమే లక్ష్యం : కళావెంకటరావు

చీపురుపల్లి (చైతన్యరథం): పహల్గాంలో ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్య ఆపరేషన్ సిందూర్ అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు తెలిపారు. ఉగ్రవాదం అంతంకావడమే అంతిమలక్ష్యం కావాలన్నారు. గురువారం రాజాంలోఆయన విలేకరులతో మాట్లాడు తూ పర్యాటకుల మరణానికికారణమైన వారిపై ప్రతీకారం తీర్చుకోవడం నిజమైన నివాళిగా భావిస్తున్నామని తెలిపారు.భారత సాయుధ బలగాలు ఉగ్రవాదశిబిరాలపై మెరు పుదాడి చేసి గట్టి సమాధానం ఇచ్చాయని చెప్పారు.అమాయకులైన పర్యాటకులను బలి గొన్న ఘటన హృదయ విదారకమైనదని, దేశ సమగ్రతకు చిచ్చు పెట్టాలని చూస్తే సహించబోమని తెలిపారు. చేసిన పపానికి పాకిస్తాన్‌పై మూల్యం చెల్లించుకోక తప్పదని కళా హెచ్చరించారు.



## జవాన్ మృతి పట్ల మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి

శ్రీకాకుళం (చైతన్యరథం): జమ్మూ కాశ్మీర్ పాక్ కాల్పుల్లో రాష్ట్రంలోని సత్య సాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ మృతి పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ మురళి నాయక్ మృతి తీవ్రంగా కలిచి వేసిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని విడచివెళ్లిన ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మురళినాయక్ త్యాగం ఊరికే పోదని, భావితరాల భవిష్యత్తు కోసం పోరాడి వీరం మరణం పొందారని అన్నారు.

## అభివృద్ధికి కృషి చేస్తాను : ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



పాలకొండ (చైతన్యరథం): వీరఘట్టం పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. సుడా చైర్మన్ కొరికాన రవికుమార్‌తో కలిసి ఆయన వీరఘట్టం ప్రధాన రహదారిని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరఘట్టం ప్రధాన రహదారి 1.7 కిలోమీటర్లలో సెంట్రల్ లైటింగ్ కోసం, కోడిరామ్మూర్తి విగ్రహం కోసం మొత్తం రూ.50 లక్షల నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. వీరఘట్టం పట్టణ అభివృద్ధిలో వెనుకబడిందని, వీలైనంత ఎక్కువ నిధులు మంజూరు చేసి అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే సుడా చైర్మన్‌ను కోరారు. స్థానిక నగర పంచాయతీలో ఉన్న వెంకటరాయుని కోనేరు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తెలిపారు. సాయంత్రం వారు వెంకటరాయుని కోనేరును పరిశీలించారు. కోనేరును అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని సుడా ప్లానింగ్ ఆఫీసర్ అమర్‌నాథ్, సీనియర్ ఇంజనీర్ సుగుణాకర్‌కు సూచించారు. డీపీఆర్‌లను తయారు చేసి విడతల వారీగా వెంకటరాయుని కోనేరు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. వీరితో పాటు కూటమి నాయకులు పల్లా కొండలరావు, కర్నేన అప్పలనాయుడు, గంటా సంతోష్‌కుమార్, వెన్నపు శ్రీనివాసరావు, కొరికాన గంగు నాయుడు, అంపోలు శ్రీనివాసరావు ఉన్నారు.

## పోర్టు నుంచి పార్క్ వరకు అభివృద్ధి : కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం (చైతన్యరథం): మూలపేట పోర్టు నుంచి మెళియాపుట్టి ఇండస్ట్రియల్ పార్క్ వరకు అన్నీ అభివృద్ధి చేస్తామని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. మెళియాపుట్టిలో సుమారు 6.28కోట్ల వ్యయంతో 65 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మూలపేట నుంచి మెళియాపుట్టి వరకు రహదారులు విస్తరణ చేస్తే మరిన్ని పెట్టుబడులు వస్తాయి. ఉద్యోగ కల్పన ఉద్యమం కొనసాగుతోంది. దీనికి ప్రతిఒక్కరూ సహకరించాలి. ప్రతీ నియోజకవర్గంలోనూ ఒక ఇండస్ట్రియల్ పార్క్‌కు భూములు కేటాయిస్తే.. భవిష్యత్‌లో పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం ఉంటుంది. స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. ఇంటికొక పారిశ్రామిక వేత్తను తయారు చేస్తాం. రాష్ట్రంలోనే పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడి ఉండడం విచారకరం. పరిశ్రమల ఏర్పాటుతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం. మెళియాపుట్టిలో డోలీమోతలు లేకుండా రహదారుల పనులు చేపడతాం. మెళియాపుట్టిలోనే ఐటీడీఏ ఏర్పాటు చేస్తామ'ని తెలిపారు. అంతకుముందు సంతలక్ష్మీపురం – గంగన్నపేట, గొడ్డ జంక్షన్ నుంచి అనంతగిరి, రింపి వరకు, కూర్మన్నపేట – కొత్తపేట రహదారుల పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, తహసీల్దార్ పాపారావు, ఎంపీడీవో ప్రసాద్‌పండా, మాజీ ఎంపీపీలు సలాన మోహనరావు, బి.లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు బి.దినకర్‌రావు, భాస్కర్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, పరమేష్‌రెడ్డి, సర్పంచ్‌లు బమ్మిడి భాస్కరరావు, ఆర్.లక్ష్మి పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశం

●ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్



రంపచోడవరం (చైతన్యరథం): ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి తెలిపారు. శుక్రవారం దేవిపట్నం మండల ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు, గృహ నిర్మాణాలు, విద్యుత్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధిక సంఖ్యలో అర్జీలు అందజేయగా ఆ సమస్యలపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ వారికి హామీ ఇచ్చారు. సచివాలయ సిబ్బంది విధి నిర్వహణతో అలసత్వం వస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, వెంటనే జరిగిన పొరపాట్లను సరిదిద్దుకోవాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మఠం విజయభాస్కర్, దేవీపట్నం మండల ప్రజలు, తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల అధ్యక్షులు, గ్రామ, మండల, నియోజకవర్గ, పార్లమెంట్, రాష్ట్రస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బోనెల

- స్థానిక పరిశ్రమల్లో యువతకు ఉపాధి కల్పించాలి
- ఆయా కంపెనీల ప్రతినిధులను కోరిన ఎమ్మెల్యే



పార్వతీపురం (చైతన్యరథం): ప్రజలు విన్నవించే ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రజాదర్బార్ నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో ప్రజలు ఎమ్మెల్యేకు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. అలాగే పార్వతీపురం నియోజకవర్గంలో గల సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలం, పట్టణానికి సంబంధించిన పలువురు ఇల్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, కాలువలు పలు సమస్యలపై వినతులు అందించారు. తక్షణ పరిష్కారానికి ఈ వినతులను పరిశీలించి సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించారు. అలాగే పార్వతీపురం పట్నంలోని పలు సమస్యలపై అందిన వినతులను పరిశీలించి వెంటనే ఆ సమస్య వద్దకు వెళ్లి పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన సూచించారు.

**స్థానిక యువతకు ఉపాధి కల్పించాలి**

నియోజకవర్గంలో మంచి ప్రతిభ గల నిరుద్యోగ యువతీ యువకులు ఉన్నారని, వారందరికీ వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆయా సంస్థల అధినేతలను కోరారు. శుక్రవారం స్థానిక భాస్కర్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ పార్వతీపురం మన్యం జిల్లా వారి ఆధ్వర్యంలో వివిధ కంపెనీల వారు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ... మా మన్యం జిల్లా యువత అంతా చాలా రాయల్‌గా ఉంటారని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లయితే వారంతా సక్రమంగా చేసుకుంటారని అన్నారు. యువత కూడా ఈ ఉద్యోగాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మన దేశానికి చెందిన ఎంతోమంది యువత వివిధ దేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని మీరంతా ఈ ఉద్యోగం పూర్తిస్థాయిలో చేయాలని అన్నారు. నేను కూడా ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేశానని, అంచలంచలుగా ఎదుగుతూ ఈ స్థాయిలో ఉన్నానని, మీరు కూడా ఉద్యోగ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ విద్యాసంస్థల అధినేత చుక్క భాస్కరరావు, టీడీపీ సీనియర్ నాయకులు గొట్టాపు వెంకట నాయుడు, బోను దేవి చంద్రమౌళి, రవికుమార్, మజ్జివెంకటేష్, భాను ప్రసాద్, టీడీపీ నాయకులు, కౌన్సిల్ సభ్యులు, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన వేగుళ్ళ



మండపేట (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యముగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ... తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతీ శుక్రవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రతీ అర్జీని ఆయన శ్రద్ధగా పరిశీలించి సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుని సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమం ప్రజాదర్బార్‌ను రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు.నేటి ప్రజాదర్బార్ కార్యక్రమంలో 230 అర్జీలు ప్రజల వద్ద నుండి స్వీకరించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా వినతులు, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునే విధంగా సంబంధిత శాఖల అధికారులకు అర్జీలను అందజేస్తున్నట్లు చెప్పారు. రావులపాలెంకు చెందిన ఒక మహిళ సమస్యను ఎమ్మెల్యే సత్యానందరావుకు విన్నవించుకోగా హుటాహుటిన పంచాయితీ కార్యదర్శిని పిలిపించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజాదర్బార్‌లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.

## సమస్యల పరిష్కారానికే గ్రామసభలు : యార్లగడ్డ

●ప్రభుత్వ భూములు అక్రమణలు తొలగించండి



హనుమాన్ జంక్షన్ (చైతన్యరథం): క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు గన్నవరం నియోజకవర్గంలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. మండల కేంద్రమైన బాపులపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం ప్రత్యేక గ్రామసభ నిర్వహించి ప్రజల సమస్యలపై ఫిర్యాదులు, అర్జీలు, దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సామాజిక, వ్యక్తిగత సమస్యలను వెంకట్రావ్ కు ప్రజలు విన్నవించగా నిర్దిష్ట గడువులోగా వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఎం.ఎన్.కే రహదారి నుంచి రంగయ్య అప్పారావుపేట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పునర్నిర్మాణ పనులు గత డిసెంబర్లో ప్రారంభించగా మార్చి నెలాఖరులోగా పూర్తి కావలసి ఉండగా పనులు నత్తనడకన సాగుతున్నాయని సంబంధిత కాంట్రాక్టర్ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారంటూ స్థానికుల ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ఇదే గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మించి 25 సంవత్సరాలు దాటినప్పటికీ ఆ భవనం నిరుపయోగంగా మారిందని దానిలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఐదు గ్రామాల ముంపుకు కారణమవుతున్న చేపల చెరువు తవ్వకాన్ని నిలిపివేయాలని కోరారు. బాపులపాడులోని వేంకటేశ్వరస్వామి ఆలయం పక్కనే 100 మీటర్ల సీసీ రోడ్ నిర్మాణం కోసం స్థానికులు విజ్ఞప్తి చేయగా తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి పరంగా గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడతానని పునరుద్ఘాటించారు.

## రానున్న రోజుల్లో యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు



పెందుర్తి (చైతన్యరథం): విశాఖ ఉమ్మడి జిల్లాలోని యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు రానున్నాయని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. పెందుర్తిలోని పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన హోం మంత్రి వంగలపూడి అనిత ఈ మేళాను ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో జాబ్ మేళాలు, ప్రభుత్వ నోటిఫికేషన్స్ లేవన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలతో యువత ఉద్యోగాలు లేక నానా ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఐటీ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో ఉద్యోగావకాశాలు వస్తున్నాయన్నారు. ఒక ఏడాదిలోనే పదివేల ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, ఏపీ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబి, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం. ఎన్ హరేంధిరప్రసాద్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు పిలుపుతో 16 కుటుంబాలను దత్తత తీసుకున్న మార్గదర్శులు





అనంతపురం (చైతన్యరథం): సీఎం చంద్రబాబు పర్యటనతో 16 బంగారు కుటుంబాలకు భవిష్యత్తు కల్పించడానికి మార్గదర్శులు ముందుకొచ్చారు. అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం ఛాయాపురంలో హంద్రీనీవా పనుల పురోగతిని సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఛాయాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో గ్రామస్తులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. గ్రామంలో పీ4 కార్యక్రమంలో 96 బంగారు కుటుంబాలు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సీఎం చంద్రబాబుకు చెప్పారు. ఈ గ్రామంలో బంగారు కుటుంబాలను దత్తత తీసుకోడానికి మార్గదర్శులు ముందుకు రావాలని చంద్రబాబు కోరడంతో సుజలాం పవన విద్యుత్ సంస్థ ప్రతినిధులు ముందుకు వచ్చి 15 కుటుంబాలను దత్తత తీసుకుంటామని చెప్పారు. బంగారు కుటుంబాల్లోని ఒకరు వేదిక మీదకు రావాలని సీఎం పిలవడంతో పార్వతి అనే మహిళ వేదికపైకి వచ్చారు. మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయి, ఎలాంటి సహాయం కావాలని ఆ మహిళను సీఎం చంద్రబాబు అడగగా తనకు నలుగురు పిల్లలని, భర్త బాలుకు విద్యుదాఘాతంతో మిద్దెపైనుంచి కిందపడి ఛాతీ ఎముకలు విరగడంతో బరువు పనులు చేయవద్దని వైద్యులు చెప్పారని ఆమె సీఎంకు చెప్పారు. పిల్లలతో పాటు, భర్తను పోషిస్తున్న భార్యకు ఆసరా: తమకు భూమి లేదని, రైతుల వద్దకు కూలికి వెళ్లి నలుగురు పిల్లలతో పాటు, భర్తను పోషిస్తున్నానని పార్వతి ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన సీఎం ఈ కుటుంబాన్ని ఎవరు దత్తత తీసుకుంటారని అడగ్గా, సిస్లాన్ సంస్థ యజమాని అనంతయ్య ముందుకు వచ్చారు. పార్వతి భర్తకు తన కంపెనీలో సెక్యూరిటీ గార్డు ఉద్యోగంతో పాటు, నలుగురు పిల్లలు ఎంతవరకు చదివితే అంతవరకు చదివిస్తానని, వారి పెళ్లిళ్ల బాధ్యత కూడా తీసుకుంటానని మార్గదర్శి అనంతయ్య చెప్పారు. సీఎం పిలుపుతో 16 కుటుంబాలకు అన్నివిధాలా ఆసరా లభించినట్లైంది. సుజలాన్, సిస్లా సంస్థల ప్రతినిధులను సీఎం చంద్రబాబు శాలువతో సత్కరించి అభినందించారు.



## నైపుణ్యం ఉన్నోళ్లకే ఉద్యోగావకాశాలు



అమరావతి (చైతన్యరథం): సాంకేతిక విద్యలో ఎన్ని మార్కులు వచ్చాయన్నది కాకుండా నైపుణ్యం ఉందా, లేదా అన్నదే కంపెనీలు చూస్తాయి. సరైన నైపుణ్యాలు లేక చాలామంది ఉద్యోగాలకు ఎంపిక అవట్లేదు. అయితే ఇప్పుడు ఉద్యోగం కోసం అవసరమైన నైపుణ్యాలు పెంచుకునే మార్గం ఉచితంగానే లభించనుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాను ఎలక్ట్రిక్ మోడరన్ పవర్ అప్లిమైజేషన్ పైలట్ ప్రాజెక్టు నిర్వహణకు, నిరుద్యోగులకు శిక్షణ కోసం అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ప్రభుత్వ ఐటీఐని ఎంపిక చేశారు. రాష్ట్రంలో 9 కేంద్రాలు శిక్షణకు ఎంపికగా వాటిలో నర్సీపట్నం ఒకటి. అధునాతన సదుపాయాలతో ఐటీఐలో ట్రైనింగ్ ల్యాబ్ ఏర్పాటు కానుంది. ఇందుకు సంబంధించి ఏపీఎస్ఎస్‌డీసీ, ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధుల మధ్య రాజధానిలో ఒప్పందం కుదరడంతో నిరుద్యోగ యువతలో ఆశలు చిగురించాయి. శిక్షణతో పాటు ఉపాధి: ఎలక్ట్రానిక్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో అధునాతన సాంకేతికతను యువత అందిపుచ్చుకుని ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు ఇవి ఉపయోగపడనున్నాయి. నర్సీపట్నంలో ల్యాబ్ ఏర్పాటుతోపాటు సదుపాయాల కల్పనకు రూ.15 లక్షలు కేటాయించినట్లు ఏపీఎస్ఎస్‌డీసీ జిల్లా మేనేజర్ గోవిందరావు తెలిపారు. ఇక్కడి ఐటీఐలో విద్యార్థులు ఇప్పటికే సూర్యఘర్ పథకంలో సౌర పలకల ఏర్పాటు పనుల్లో శిక్షణ పొందారు. ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేసుకునే సౌర యూనిట్లను వీరే పెడుతున్నారు. తద్వారా నైపుణ్యం పెంచుకోవడంతోపాటు ఉపాధి కూడా పొందుతున్నారు. అయితే ఇప్పుడు తాజాగా ఏర్పాటవుతున్న ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ ఉచితంగా లభిస్తుంది. నైపుణ్యం చూపినవారంతా ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీలో ఉద్యోగావకాశాలను పొందవచ్చు.

**అవకాశాలు అపారం:** ప్రతిభ చూపే వారికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయని నర్సీపట్నం శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ శ్రీనివాసాచారి తెలిపారు. ఇక్కడ శిక్షణ ఉచితంగానే లభిస్తుందని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వసతి కల్పిస్తూ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాగానే కార్యకలాపాలు మొదలవుతాయని వెల్లడించారు. ట్రైనింగ్ ల్యాబ్ అత్యాధునిక విద్యుత్, సౌరశక్తి, పారిశ్రామిక ఆటోమేషన్ పరికరాలతో ఏర్పాటవుతుందని ఇక నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాసాచారి సూచించారు.

# సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం ఎమ్మెల్యే అరవిందబాబు



నరసరావుపేట (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు ప్రజావేదిక కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు నియోజకవర్గంలోని ప్రజల వద్ద నుండి వినతి పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం నియోజకవర్గం టీడీపీ కార్యాలయం నందు ప్రజల సమస్యలు తెలుసుకొనుటకు ప్రజా వేదిక నిర్వహిస్తున్నామని ప్రజా వద్ద నుండి పెద్ద ఎత్తున వినతి పత్రాలు వస్తున్నాయని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారుల ద్వారా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు వచ్చే నెల నుండి కొత్త పెన్షన్ రేషన్ కార్డులు అందిస్తామని రైతులకు 20000 రూపాయల ఆర్థిక సహాయం స్కూల్ వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద 15,000 రూపాయలు అందించనున్నారని ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం అందించి పక్క గృహాలు కట్టిస్తామని ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు. భారతదేశం పాకిస్తాన్ మధ్యలో యుద్ధ వాతావరణం ఉంది కాబట్టి రాష్ట్ర ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని అనుమానస్పదంగా ఎవరైనా కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలని ప్రజలు అంత అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## గ్రామాల అభివృద్ధిలో ఉపాధి శ్రామికుల పాత్ర ఎంతో కీలకం

పెడన (చైతన్యరథం): గూడూరు మండలం గూడూరు పంపులు చెరువు వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులు శుక్రవారం ఉదయం పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శ్రామికులతో కలసి ప్రారంభించారు. నిండు వేసవిలో సైతం శ్రామికులు ఎంతో శ్రద్ధతో ఉపాధి పనులు చేయటం గమనించిన పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వారి శ్రమను అభినందిస్తూ సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తున్న వాటిలో ఉపాధి శ్రామికుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అభినందించారు. ఉపాధి హామీ శ్రామికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం : గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండీ డివిజన్‌లలో పర్యటించి, ప్రజా సమస్యలను తాను స్వయంగా చూసానని, వీటిని సాధ్యమైనంత వేగంగా పరిష్కరించి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. శుక్రవారం 18వ డివిజన్ శ్రీనివాసరావుపేటలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. అనంతరం డివిజన్లో పర్యటించి ప్రజలను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వన్ టైమ్ సెటిల్మెంట్ పేరుతో తమతో డబ్బులు కట్టించుకొని మోసం చేసిందని పలువురు మహిళలు ఎమ్మెల్యే గళ్ళా మాధవికి తెలిపారు. అదేవిధంగా రామనామ క్షేత్రం ఎదురు గతంలో వాకింగ్ ట్రాక్, పార్క్ ఉండేవని, కొంతమంది దానిని ఆక్రమించేసి, కార్ల పార్కింగ్ లాగా ఉపయోగించుకుంటున్నారని స్థానికులు ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ఫిర్యాదు చేశారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ... 18వ శ్రీనివాసరావు పేట 4వ లైన్‌లో సీసీ రోడ్డు, డ్రైన్లు మరియు పైప్ లైన్‌కు రూ.24.50 లక్షలతో శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ పనులను అత్యంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాము. గతంలో ఈ ప్రాంతంలో సరైన ప్రణాళిక లేకుండా రోడ్డు వేసి, కల్వర్టు నిర్మాణాన్ని వదిలివేశారని అన్నారు.

# విడదల రజనీ బంధువులు మా స్థలం ఆక్రమించారు

**● న్యాయం చేయాలని ప్రజావేదికలో ప్రత్తిపాటి పుల్లారావును కోరిన బాధితులు**



చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రజాసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించనని, పరిష్కరించగలిగే సమస్యల్ని కూడా యంత్రాంగం పక్కన పెట్టడం మంచి పద్ధతి కాదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన కూటమినేతలతో కలిసి ప్రజావేదిక నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి స్వయంగా అర్జీలను స్వీకరించిన ప్రత్తిపాటి వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.

**మాజీమంత్రి బంధువులు మా స్థలం ఆక్రమించారు**

పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలోని సాయిబాబా గుడివద్ద తమకున్న 10 సెంట్ల స్థలాన్ని విడదల రజనీ బంధువులు ఆక్రమించారని, సమస్య పరిష్కరించి తమకు న్యాయం చేయాలంటూ స్థల యజమానులు ప్రత్తిపాటిని ఆశ్రయించారు. సమస్య వివరాలు తెలుసుకున్న ప్రత్తిపాటి, బాధితులతో మాట్లాడి వారికి వెంటనే న్యాయం చేయాలని, ఆక్రమణదారులపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. సదరు ఆక్రమణదారులపై యంత్రాంగం తీసుకునే కఠిన చర్యలతో ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్ని ఆక్రమించుకోవాలనుకునే వారికి భయం కలగాలన్నారు.

**సీ.జీ.ఎఫ్ నిధులు అందేలా చూస్తాను**

తమ గ్రామంలో నిర్మించే నూతన దేవాలయాలకు ప్రభుత్వం నుంచి సీ.జీ.ఎఫ్ (కామన్ గుడ్ ఫండ్) నిధులు అందించాలని తిమ్మాపురం గ్రామస్తులు ప్రత్తిపాటిని అభ్యర్థించారు. గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన మాజీమంత్రి, దేవాదాయశాఖ మంత్రితో మాట్లాడి నిధులు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. దేవాలయాల నిర్మాణంతో పాటు, గ్రామాభివృద్ధిలో కూడా గ్రామస్తులు అంతా ఒకేమాటపై ఉండి పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు.

**ఇళ్ల నిర్మాణ, పింఛన్ల దరఖాస్తులు పరిశీలించి అర్హులకు న్యాయం చేయండి**

పట్టణంలోని పలువార్డుల్లో గతంలో తాగునీటి సరఫరాలో తలెత్తిన సమస్యలు చాలావరకు పరిష్కారమవడంపై సంతృప్తి వ్యక్తంచేసిన ప్రత్తిపాటి, నీటివృథాను అరికట్టాలని ఆర్.డబ్ల్యూ.ఎస్ సిబ్బందిని ఆదేశించారు. మద్దినగర్ వాసులు నీటిసరఫరాలో ఎదుర్కొంటున్న సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని ప్రత్తిపాటి మున్సిపల్ కమిషనర్ని ఆదేశించారు. కొన్నివార్డుల్లో బోర్లు వేయాలని ప్రజలు కోరారని, బోర్ల ఏర్పాటుపై మున్సిపల్ సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు.

# ఇంటికో పారిశ్రామికవేత్త.. అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధే లక్ష్యం: లావు, జీవీ

**●బొల్లాపల్లిలో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన**



వినుకొండ (చైతన్యరథం): అన్ని ప్రాంతాల్లో సమాన అభివృద్ధి, ఇంటికో పారిశ్రామికవేత్త లక్ష్యం దిశగా ప్రతి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఎంఎస్ఎంఈల పార్కులు ఏర్పాటు చేస్తుందన్నారు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఐదేళ్లలో 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న హామీ మేరకే సీఎం చంద్రబాబు పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నారని వారిద్దరూ తెలిపారు. ఆ పారిశ్రామిక ప్రగతిలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు భారీగా అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు. బొల్లాపల్లిలో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శంకుస్థాపన చేశారు. మొత్తం 70 ఎకరాల్లో రూ.7 కోట్లతో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు కానుంది. ఈ సందర్భంగా లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, తద్వారా వేలాదిమందికి ఉపాధి కల్పించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. బొల్లాపల్లిలో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కు ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని లావు శ్రీకృష్ణదేవరాయలు విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంలో భాగంగా 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు నెలకొల్పుతున్నారని, మొదటి విడతగా 1,455 ఎకరాల్లో రూ.595 కోట్లతో ఎంఎస్ఎంఈ పార్కులు అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు, రాయితీలు ఇస్తున్నారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు విద్యుత్ సహా పలు విభాగాల్లో మహిళలకు ప్రత్యేక రాయితీలు, అదనపు ప్రోత్సాహకాలు కల్పిస్తుందన్నారు. మన పల్నాడు ప్రాంతంలో కూడా అనేకమంది ఉన్నత విద్యావంతులు ఉన్నారని, అలాంటివారంతా ముందుకొచ్చి ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తే అనుమతులు కూడా వేగవంతంగా వస్తాయని జీవీ ఆంజనేయులు తెలిపారు. యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చంద్రబాబు ఇచ్చిన హామీ అమలుకు మంత్రి లోకేష్ మరో అడుగు ముందుకు తీసుకెళ్లారని, 2000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్‌కు లోకేష్ భూమిపూజ చేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎంఎస్ఎంఈ పార్కులను నిర్లక్ష్యం చేసిందని, పరిశ్రమల విషయంలో వైసీపీకి ఒక విధానం అంటూ లేదని, అభివృద్ధి వ్యతిరేక పరిపాలన సాగించిందని మండిపడ్డారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణం 29వ వార్డులో ఎమ్మెల్యే రాము ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ ఇతర అధికారులు, కూటమి నేతలతో కలిసి... సచివాలయంలో ప్రజల నుండి సమస్యల అర్జీలను ఎమ్మెల్యే రాము స్వీకరించారు.ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి పలు సమస్యలను ఎమ్మెల్యే రాము తక్షణమే పరిష్కరించారు. ఆర్థికపరమైన సమస్యలను త్వరగతినే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ..... ప్రజా సమస్యలను తెలుసుకునేందుకే వార్డుల్లో క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తున్నానన్నారు.ఇటీవల వచ్చిన వర్షాలకు పలు వార్డులో డ్రైనేజీల సమస్యలను గుర్తించామని, సమస్యల తాత్కాలిక పరిష్కారానికి గంటల వ్యవధిలోనే చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని, ఈ మేరకు నిధులు సాధించేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడ అభివృద్ధికి తాను చేస్తున్న కృషిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు.

# అభివృద్ధి బాటలో రాజీపడే ప్రసక్తే లేదు

## అధికారులకు మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టీకరణ

నెల్లూరు, (చైతన్యరథం): గత ఐదేళ్లలో నెల్లూరు నగరంలో కుంటుపడిన అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు అహర్నిశలు పనిచేస్తానని ఎక్కడ రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్‌తో పాటు కార్పొరేటర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు కోఆర్డినేటర్లు, అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరాభివృద్ధిపై సుదీర్ఘ చర్చ జరిపారు. కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టబోయే పనులు గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ కాలనీలో శాశ్వత ఇంటి పట్టాలకు క్యాబినెట్ ఆమోదం తెలపడంలో కృషి చేసిన మంత్రి పొంగూరు నారాయణకు టీడీపీ నేతలు, భగత్ సింగ్ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ డ్రైనేజీలలో సిల్ట్ ను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. నెల్లూరు సిటీలో ఐదువేల మందికి శాశ్వత పట్టాలు ఇప్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇంటింటికీ కుళాయి కనెక్షన్ కూడా ఇస్తామన్నారు. ఆ దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. 22 ఎకరాలలో మార్కెట్ ఏర్పాటు బాధ్యత కార్పొరేషన్ కి అప్పగిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్మెంట్ జాబ్ మేళా కార్యక్రమాన్ని ఈ నెల 18వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ జాబ్ మేళాలో పది ఐటీ కంపెనీలు పాల్గొనబోతున్నాయని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సిటీ నియోజకవర్గంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని.. టిడిపి హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. ఓటేసి నా ప్రజల కోసం నిరంతరం పనిచేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని మంత్రి అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, నగర అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్లు , క్లస్టర్ ఇన్చార్జిలు కోఆర్డినేటర్లు హాజరయ్యారు.



## ఏనుగుల దాడి మృతుడి కుటుంబానికి టీడీపీ సభ్యత్వ పరిహారం

### చెక్కును అందజేసిన ఎమ్మెల్యే పులివర్తి

చంద్రగిరి, చంద్రగిరి మండలం పరిధిలోని మామిడిమానుగడ్డ గ్రామానికి చెందిన కందులవారిపల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి గత జనవరి 18 వ తేదీన ఏనుగుల దాడిలో మృతి చెందిన విషయం తెలిసిందే. రాకేష్ చౌదరి టీడీపీ సభ్యత్వ నమోదు కార్డు ద్వారా కుటుంబసభ్యులు ప్రమాద భీమా నమోదు చేయించి రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి 5 లక్షల ప్రమాద బీమా మంజూరు చేసింది. చెక్కును ఎమ్మెల్యే పులివర్తి నాని, రాకేష్ చౌదరి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి నారాయణ చిత్రపటానికి పాలభిషేకం

### 1400 మందికి శాశ్వత ఇంటిపట్టాలు

### పొంగూరుకి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్న ధర్మవరం

నెల్లూరు, (చైతన్యరథం): నిరుపేదలకు 1400 శాశ్వత పట్టాలిచ్చిన మంత్రి పొంగూరు నారాయణ చిత్రపటానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ములుమూడి బస్‌స్టాండ్ సెంటర్‌లో పాలాభిషేకం జరిగింది, బాణాసంచా కాల్చి, భారీ కేక్ కట్ చేశారు. 49 డివిజన్ ఇంచార్జ్ ఖాదర్ బాషా బూత్ కన్వీనర్లు , బిఎల్ఏలు , మహిళా టీం, యూత్ టీం , స్థానిక ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ పేదల చిరకాల కలను మంత్రి నారాయణ నిజం చేశారన్నారు. భగత్ సింగ్ కాలనీలో 1400 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు అందించేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మంత్రి నారాణణ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చారన్నారు, త్వరలో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పట్టాల పంపిణీ జరుగుతుందని చెప్పారు. డాక్టర్ ధర్మవరం గణేష్ మాట్లాడుతూ నిరుపేదలకు శాశ్వత పట్టాలు ఇవ్వడం ఒక మహత్తరమైన చరిత్ర అన్నారు. నెల్లూరు సిటీకి 5000 శాశ్వత పట్టాలు ఇప్పించాలన్నదే మంత్రి నారాయణ సంకల్పమన్నారు.



## పారిశ్రామికాభివృద్ధికి కూటమి పెద్దపీట

### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం): మండలం, చందలూరు గ్రామంలో శుక్రవారం ఎమ్మెస్ ఎంఈ పార్క్ దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, ఏపీఐఐసీ అధికారులు, దర్శి ఎమ్మార్వో శ్రవణ్ నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పార్కు ఉపయోగపడుతుందన్నారు. చిన్న మధ్యతరగతి పరిశ్రమలకు అవసరమైన అన్ని వస్తువులతో ఈ పార్కులో ప్లాట్ ల కేటాయింపు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనిద్వారా వందలాదిమంది పారిశ్రామిక వేత్తలు అవడంతో పాటు వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.



# చీరాలలో టీడీపీ ప్రజాదర్బార్

## అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

చీరాల, (చైతన్యరథం): చీరాల క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన చీరాల నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. చీరాల నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు. బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు పని చేయాలని సూచించారు. చీరాల నియోజకవర్గ ప్రజల నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు. రానున్న రోజుల్లో చీరాల నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య గారు అన్నారు. సుమారుగా 750 అర్జీలు రాగా పెన్షన్ 100 అర్జీలు, ఇళ్ల స్థలాలు 630 అర్జీలు ఇతర సమస్యలు 20 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అభ్భివద్ధి పనులకు శ్రీకారం

## పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

చంద్రగిరి, (చైతన్యరథం): చంద్రగిరి మండలం కొటాల గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేశారు. ఎమ్మెల్యే నానికి మండల అధికారులు , కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. కొటాల గ్రామపంచాయతీలోని గుర్రప్పగారి పల్లి, బందర్లపల్లి, కొటాల మాదిగవాడ గ్రామాలలో సుమారు కోటి రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పంచాయతీ పరిధిలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం, పైపు కల్వర్టు , సీసీ రోడ్లను ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీలలోని శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. గ్రామపంచాయతీలో అద్దె భవనంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు, సిబ్బందిని కోరారు. ఆశా వర్కర్లు, సిబ్బంది తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని సిబ్బందికి హామీ ఇచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారని తెలిసిన వెంటనే గ్రామంలో బోరు వేసి త్రాగునీరు బోరు మోటర్ ప్రారంభించారు. నూతన కల్వర్టు కు భూమిపూజ నిర్వహించారు. గత వైసీపీ ప్రభుత్వంలో కొటాల పంచాయతీ పరిధిలోని కల్వర్టు కొట్టుకుపోయింది. ఎన్నిసార్లు అధికారులకు గత పాలకులకు చెప్పిన పట్టించుకున్న దాఖలాలు లేవు. అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమరవీరుడికి అశ్రునివాళి

## మావోయిస్టుల దాడిలో అసువులు బాసిన కానిస్టేబుల్‌కు కన్నీటి వీడ్కోలు, పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

పీసీపల్లి, (చైతన్యరథం): తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్ట ప్రాంతంలో మావోయిస్టుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ నూకతోటి పవన్ కళ్యాణ్ (22) వీరమరణం దేశానికి గర్వకారణమని కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ స్వగ్రామమైన పెదచెర్లోపల్లి మండలం కొత్త ముద్దపాడులో ఆయన భౌతికకాయానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సేవలో ప్రాణత్యాగం చేసిన వీరపుత్రుడు పవన్ కళ్యాణ్ త్యాగం దేశానికి ప్రేరణ అన్నారు. పవన్ కళ్యాణ్ వంటి వీరపుత్రుడిని కనడం వారి తల్లిదండ్రుల పుణ్యఫలమన్నారు. అంత్యక్రియల్లో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, పోలీసు అధికారులు, గ్రేహౌండ్స్ బృందం, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.పవన్ కళ్యాణ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా వారి కుటుంబానికి మద్దతుగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పవన్ కళ్యాణ్‌కు చివరి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా గ్రామమంతా విషాదంలో మునిగిపోయింది.





# జవాన్ మురళి వీరమరణం దేశానికి గర్వకారణం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మురళీ బంధువులు**
**భావోద్వేగానికి గురైన కంటతడిపెట్టి మంత్రి సవిత, సొంతంగా రూ.5 లక్షల అందజేత**
**గోరంట్లలో మురళీ నాయక్ విగ్రహం ఏర్పాటు,**
**వీర జవాన్ తల్లిదండ్రులను ఫోన్ లో పరామర్శించిన సీఎం చంద్రబాబు**

పెనుకొండ/గోరంట్ల, (చైతన్యరథం): ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం కల్లితాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గోరంట్ల మండల కేంద్రంలో మురళీ నాయక్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో



గోరంట్ల మండలం కల్లి తాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారు. విషయం తెలుసుకున్న వెంటనే కల్లితాండ గ్రామానికి వెళ్లి మురళీ నాయక్ తల్లిదండ్రులను మంత్రి శుక్రవారం పరామర్శించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిర్మయిని చూసి మంత్రి భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. మురళీ నాయక్ తల్లిదండ్రులను ఓదార్చారు. తమ ఏకైక బిడ్డ యుద్ధంలో వీర మరణం చెందడంతో మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిబాయి కడుపు కోత వర్ణాతీతమన్నారు. పాకిస్తాన్ జరుగుతున్న ధర్మయుద్ధంలో కేంద్ర ప్రభుత్వానికి, సైనికులకు రాజకీయాలకతీతం అండగా ఉండాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

### ఫోన్లో సీఎం చంద్రబాబు పరామర్శ

మురళీ నాయక్ తల్లిదండ్రులను సీఎం చంద్రబాబునాయుడు ఫోన్‌లో పరామర్శించినట్లు మంత్రి సవిత తెలిపారు. మురళీ ధైర్య సాహసాలను చూసి దేశం గర్విస్తోందని, అన్ని విధాలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చినట్లు వెల్లడించారు. మురళీ నాయక్ మృతదేహం శనివారం బెంగుళూరు నుంచి స్వగ్రామానికి వస్తుందని, ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు మురళీనాయక్ చిత్ర పటానికి మంత్రి సవిత నివాళులర్పించారు.

### మురళీ నాయక్ విగ్రహం ఏర్పాటు

ధర్మం కోసం జరుగుతున్న పోరాటంలో మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. తాను కూడా సొంతంగా రూ.5 లక్షలు చెక్కు ను అందజేసినట్లు మంత్రి సవిత తెలిపారు. మురళీ నాయక్ ధైర్య సాహసాలు భవిష్యత్తు తరాలకు తెలియాలనే లక్ష్యంతో గోరంట్ల మండలం ప్రధాన సర్కిల్‌లో ఆయన విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.



# ప్రభుత్వాసుపత్రిలో 1200 పడకలకు అనుమతి

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి, ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూల స్పందన**

అనంతపురము, (చైతన్యరథం): కేవలం 560పడకల సామర్థ్యంతో ఉన్న అనంతపురం సర్వజనాసుపత్రిని 12వందల పడకలకు పెంచడానికి అనుమతి ఇవ్వాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పరిశీలిచేందుకు ముఖ్యమంత్రి జిల్లాకు రాగా ఛాయాపురం హెలిప్యాడ్ వద్ద సహచర ఎమ్మెల్యేలతో కలిసి దగ్గుపాటి ఘన స్వాగతం పలికారు. మంత్రులు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా సర్వజనాసుపత్రిలో గత కొన్ని రోజులుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం సర్వజనాసుపత్రి కేవలం 560పడకల సామర్థ్యం మాత్రమే ఉందన్నారు. అయితే ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి వచ్చే రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతోందన్నారు. ఇప్పటికే 2వేల నుంచి 2200మంది ఔట్



పేషెంట్లు, 11వందల పేషెంట్లు వస్తున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న బడ్జెట్ లో మందులు, సర్జికల్ పరికరాలు, ఆక్సిజన్ ఇతర వాటికే సరిపడటం లేదన్నారు. దీనికి తోడు 200పడకల సామర్థ్యం ఉన్న సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి, క్యాన్సర్ ఆసుపత్రుల నిర్వహణ భారం కూడా సర్వజనాసుపత్రిపై కూడా పడిందన్నారు. ఇటీవల ఆర్డీటీ ఆసుపత్రుల సేవలకు కూడా అంతరాయం ఏర్పడిందన్నారు. దీని వలన ప్రభుత్వాసుపత్రిపై అదనపు భారం పడుతోందన్నారు. రోగుల సంఖ్య భారీగా పెరిగిందన్నారు. అందుకే జిల్లా ఆసుపత్రిని 1200పడకలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా బడ్జెట్ కూడా మాత్రమే పెంచాలని ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని, త్వరలోనే జిల్లా ప్రభుత్వాసుపత్రిని 1200పడకలకు విస్తరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.



రాయచోటి శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం శాశ్వత అన్నదానానికి మండిపల్లి దంపతులు ఈవోకు రూ. 1,11,116/- చెక్కును అందజేశారు.

**అమరజవానుకు నివాళిగా**

# బాలకృష్ణ ఇలాకాలో భారీ ర్యాలీ

హిందూపురం, (చైతన్యరథం): పాకిస్థాన్– భారత్ మధ్య జరిగిన యుద్ధం లో దేశం కోసం వీర మరణం పొందిన సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలం, పుట్టగుండ్లపల్లి తాండా, మురళి నాయక్ మన దేశం కోసం వీర మరణం పొందిన ఆయన పవిత్ర ఆత్మ శాంతి సద్గతిని పొందాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నేడు స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి మునిసిపల్ చైర్ పర్సన్ రమేష్ కుమార్ టీడీపీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట ఆంజినప్ప నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కుంటుంబానికి దేశ ప్రజలందరూ అండగా ఉన్నారన్నారు. మురళీ నాయక్ వీర మరణం దేశానికి ఎంతో గర్వకారణమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మానవహారంగా ఏర్పడి, అంబేద్కర్ సర్కిల్ నుండి సద్భావన్ సర్కిల్ వరకు క్రొవ్వోతులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, టీడీపీ సీనియర్ నాయకులు, టిడిపి కార్యకర్తలు, జనసేన నాయకులు బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# వీరజవాన్ మురళి కుటుంబానికి అండగా ఉంటాం

**కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సింధూర, మాజీమంత్రి పల్లె**

పుట్టపర్తి, (చైతన్యరథం): దేశ రక్ష వీర మరణం పొందడం తీవ్ర వేదనను కలిగించినట్లు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన మురళీ నాయక్ వీర మరణం తెలుగు ప్రజలకే కాక యావత్ దేశ ప్రజలందరికీ గర్వకారణమన్నారు. భారత్, పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో మన వీర జవాన్ ఏపీ రాష్ట్రానికి చెందిన సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన మురళీ నాయక్ ప్రదర్శించిన ధైర్యసాహసాలకు భారతీయులందరి తరపున, పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి తల్లితండ్రులకు ఎమ్మెల్యే సెల్యూట్ చేశారు. మురళి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, భారతీయులు ప్రతి ఒక్కరు ఆ కుటుంబానికి అండగా ఉంటారని తెలిపారు.



# ముత్తవకుంట్ల నుంచే మా ప్రయాణాలు, విజయాలు

**ఎమ్మెల్యే సునీత, శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్టలో సునీత, శ్రీరామ్, సొంత ఖర్చులతో విగ్రహాల ఏర్పాటు**

కనగానపల్లి, (చైతన్యరథం): రాజకీయంగా తాము ఏ కార్యక్రమం తలపెట్టినా, విజయాలు చూసినా అది ముత్తవకుంట్ల నుంచే ప్రారంభమవుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ సమేత విగ్రహ ప్రతిష్టా కార్యకక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. సునీత, శ్రీరామ్‌కు గ్రామస్థులు, ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం విగ్రహప్రతిష్టాపన కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. ఇందులో 60లక్షల రూపాయలు దేవాదాయశాఖ నిధులు, మరో 15 లక్షలు దాతలు అందించారు. శ్రీ సీతా,రామ,లక్ష్మణ, ఆంజనేయ సమేత విగ్రహాలతో పాటు జయ, విజయుల విగ్రహాల ఏర్పాటుకు పరిటాల కుటుంబం సహకారం అందించింది. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తమకు మొదటి నుంచి ముత్తవకుంట్ల గ్రామం అంటే ఒక ప్రత్యేకమైన అభిమానం అన్నారు. పరిటాల రవి హయాం నుంచి గ్రామంలో ఏ కార్యక్రమం తలపెట్టినా ఈ గ్రామం నుంచే ప్రారంభిస్తామన్నారు. ఈ గ్రామం నుంచి ఎన్నో విజయాలు చూశామన్నారు. ఇప్పటికే గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్టు చెప్పారు. కొత్తగా విద్యుత్ సబ్ స్టేషన్ కూడా మంజూరు చేయించామని.. భూమి పూజ కూడా చేసినట్టు వివరించారు. ఇంకా పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లను కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.





# దిక్కుతోచని దాయాది.. దుర్నీతి

- 36 ప్రాంతాలపై 400 డ్రోన్లతో దుస్సాహసం
- దాదాపు అన్నింటినీ కూల్చేశాం
- దాడుల్లోనూ పాకిస్థాన్ కుటిల వైఖరి
- పౌర విమానాలను రక్షణ కవచంలా వాడుకుంటున్న వైనం
- పాక్ కుయుక్తులను బయటపెట్టిన భారత అధికారులు



న్యూఢిల్లీ: సరిహద్దుల్లో దుస్సాహసానికి పాల్పడిన పాకిస్థాన్ దుశ్చర్యలను భారత బలగాలు పూర్తిగా తిప్పికొట్టాయి. పాకిస్థాన్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లను మన భద్రతా దళాలు గాలిలోనే కూల్చేశాయి. ఈ దాడుల్లోనూ పాకిస్థాన్ తన కపటబుద్ధి చూపించుకుంది. పౌర విమానాలకు తన గగనతలాన్ని మూసేయకుండానే భారత్‌పై దాడులకు తెగబడింది. ఒక విధంగా చెప్పాలంటే పాకిస్థాన్ తన డ్రోన్లు, క్షిపణులకు పౌర విమానాలను రక్షణ కవచంగా వాడుకోవటమే. వీటిని తిప్పికొట్టే ప్రయత్నంతో భారత దళాలు పొరపాటున పౌర విమానాలకు నష్టం కలిగిస్తే.. అంతర్జాతీయ సమాజం ముందు గగ్గోలు పెట్టి భారత్‌ను దోషిగా నిలబెట్టే కుటిల ఎత్తుగడ ఇది. అయితే భారత బలగాలు ఎంతో సమన్వయంతో, సంయమనంతో వ్యవహరించాయి.

ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్థాన్ డ్రోన్ దాడులకు తెగబడిన సంగతి తెలిసిందే. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడింది. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం. నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన 'అసిస్ గార్డ్ సోంగర్' డ్రోన్లను పాకిస్థాన్ ప్రయోగించినట్లు తెలిసిందన్నారు.

### తిప్పికొట్టి ధ్వంసం చేశాం

గురువారం రాత్రి రెచ్చగొట్టే చర్యలకు దిగిన పాకిస్థాన్.. నియంత్రణ రేఖ వెంట ఉల్లంఘనకు పాల్పడుతూ దాడులకు తెగబడిందన్నారు. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. పాకిస్థాన్ నుంచి 300 నుంచి 400 డ్రోన్ల వరకు వచ్చాయి. దాదాపు వీటన్నింటినీ కూల్చేశాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులు చేసింది. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టామని వెల్లడించారు. భారత మిలిటరీ బేస్‌లు టార్గెట్‌గా పాక్ దాడులు జరిగాయి. పాక్ దాడులను భారత వాయుసేన సమర్థంగా అడ్డుకుంది. భారత్ దాడిలో పాక్‌కు తీవ్ర నష్టం కలిగింది. ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాక్ దాడులు చేస్తోంది. ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేలా మతం రంగు పూసేందుకు పాక్ యత్నిస్తోంది. ప్రార్థనా మందిరాలపై దాడులు చేయలేదని పాక్ చెప్పడం అబద్ధం. పాక్ తన దుశ్చర్యలను అంగీకరించే బదులు.. భారత్‌పై దుష్ప్రచారం చేస్తోంది. ఇటువంటి తప్పుడు ప్రచారాల్లో ఆ దేశం ఆరితేరింది. పాకిస్థాన్లోని నన్కానా సాహిబ్ గురుద్వారాను భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసింది. ఇది మరో పచ్చి అబద్ధం. మత విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్దేశంతో ఈ ఘటనలకు మతపరమైన రంగును పులిమేందుకు దాయాది దేశం యత్నిస్తోందని మన అధికారులు విమర్శించారు.

### పాఠశాలలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా..

నియంత్రణ రేఖ వెంట పాఠశాలలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాక్ దాడులు చేస్తోంది. పూంచ్‌లోని ఓ స్కూల్ సమీపంలోని ఇంటిపై దాడి ఘటనలో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. కాల్పుల నేపథ్యంలో పాఠశాల సిబ్బంది సహా అనేకమంది స్కూల్ కింద ఉన్న బంకర్లలో తలదాచుకున్నారు. అదృష్టవశాత్తూ ఆ పాఠశాల మూసివేసి ఉండటంతో భారీ ప్రమాదం తప్పింది. దాయాది మరింత దిగజారిందనడానికి ఈ చర్యలే నిదర్శనమని పేర్కొన్నారు

పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులు మొదలు పెట్టినప్పటికీ.. అక్కడి పౌర విమానాలకు గగనతలాన్ని మూసివేయలేదు. కరాచీ, లాహోర్ మధ్య విమాన సర్వీసులు నడుస్తూనే ఉన్నాయి. తమ దాడులకు భారత్ నుంచి ప్రతిస్పందన ఉంటుందని తెలిసీ.. పౌర విమానాలను పాకిస్థాన్ రక్షణ కవచంగా వాడుకుంటోంది. ఇది భారత్-పాక్ మధ్య అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో వెళ్లే విమానాలతోపాటు అక్కడి పౌర విమానాలకు సురక్షితం కాదు. అంతర్జాతీయ విమానాలను దృష్టిలో ఉంచుకొని భారత వాయుసేన పూర్తి సంయమనంతో వ్యవహరించిందని తెలిపారు. పాకిస్థాన్‌లోని నాలుగు గగనతల రక్షణ వ్యవస్థలపై దాడులు చేశాం. ఒక ఏడీ రాడార్ వ్యవస్థను భారత డ్రోన్ ధ్వంసం చేసింది. ఈ దాడులను పాకిస్థాన్ అధికార యంత్రాంగం తిరస్కరించడం.. వారి ద్వంద్వ వైఖరిని తెలియజేస్తుందన్నారు.

## త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ భేటీ



న్యూఢిల్లీ: భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతారణం నెలకొన్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులకు తెగబడటం.. భారత్ సైతం వాటిని దీటుగా తిప్పికొట్టిన తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నావీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠీ హాజరైన ఈ సమావేశంలో చీఫ్ ఆఫ్ కంబైన్‌డ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ కూడా పాల్గొన్నారు. గత వారం ముగ్గురు త్రివిధ దళాల అధిపతులతో వరుసగా మూడు రోజుల పాటు ప్రధాని మోదీ సమావేశమయ్యారు. కానీ శుక్రవారం మాత్రం వీరంతా కలిసి ప్రధాని మోదీతో సమావేశం కావడం గమనార్హం.

## రక్షణమంత్రి రాజ్‌నాథ్ సమీక్ష



న్యూఢిల్లీ: ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో భారత్ లక్ష్యంగా డ్రోణులు, క్షిపణులతో పాకిస్థాన్ దాడి చేస్తోంది. ఈ దాడులను భారత్ ఎప్పటికప్పుడు తిప్పికోడుతోంది. అలాంటి వేళ.. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన శుక్రవారం న్యూఢిల్లీలో కీలక భేటీ జరిగింది. ఈ భేటీకి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాప్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర దివ్వేది, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నావీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠీ హాజరయ్యారు. ఈ సమావేశంలో దేశ భద్రతకు సంబంధించిన పలు కీలక అంశాలపై వారితో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చించినట్లు తెలుస్తోంది. జాతీయ భద్రతా పరిస్థితిని సమగ్రంగా సమీక్షించారు. మారుతున్న భద్రతా పరిస్థితికి సంబంధించిన ప్రతి అంశాన్ని సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ ఆ తరువాత పరిస్థితిపై రక్షణ మంత్రితో ముగ్గురు సైన్యాధిపతులు, సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ సమావేశం అయ్యారు.

## సింధు ఒప్పందంలో మాది సహాయకుడి పాత్రే

### - తేల్చిచెప్పిన ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు



న్యూఢిల్లీ: సింధు జలాల ఒప్పందం అమలులో తమది కేవలం సహాయకుడి పాత్రేనని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా స్పష్టం చేశారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్నాయి. దాయాదిని అన్ని వైపుల నుంచి దిగ్బంధిస్తోన్న కేంద్ర ప్రభుత్వం.. సింధుజలాల ఒప్పందం అమలును నిలిపివేసింది. దశాబ్దాల కిందట ప్రపంచ బ్యాంక్ మధ్యవర్తిత్వంతో ఈ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. దీనిపై ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగా శుక్రవారం స్పందించారు. ఈ ఒప్పందం విషయంలో ప్రపంచబ్యాంక్ జోక్యం చేసుకొని సమస్యను ఎలా పరిష్కరిస్తుందనే దానిపై చాలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.. అవన్నీ అర్థం లేనివి.. ఈ బ్యాంక్ పాత్ర ఒక సహాయకుడిగా మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు

ప్రస్తుతం బంగా భారత్‌లో పర్యటిస్తున్నారు. గురువారం ఆయన ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఈ రోజు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కలిశారు. అలాగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల సమయంలో ఆయన మనదేశంలో పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవిని చేపట్టిన తొలి భారతీయ అమెరికన్‌గా, సిక్కు అమెరికన్‌గా బంగా చరిత్ర సృష్టించారు.

ఇదిలా ఉంటే, సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్ల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై 1960 సెప్టెంబరులో నాటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారతదేశానికి హక్కులు లభించాయి. వీటి సగటు వార్షిక ప్రవాహం 33 మిలియన్ ఎకరాల అడుగులు (ఎమ్ఏఎఫ్)గా ఉంది. సింధు నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్ లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి.

సింధు నదీ జలాల పంపిణీ ఒప్పంద నియమ నిబంధనలపై పునఃసమీక్ష జరపాల్సి ఉందని భారత్ కొంతకాలంగా డిమాండ్ చేస్తోంది. 1960లో ఒప్పందం కుదిరిన నాటికి, ఇప్పటికీ రెండు దేశాల జనాభాలో, తాగు, సాగు నీటి అవసరాలలో చాలా మార్పులు వచ్చాయనీ, పర్యావరణ, భౌగోళిక, రాజకీయపరంగా కూడా మార్పులు చోటుచేసుకున్నాయని గుర్తుచేసింది. వాటిని పరిగణనలోకి తీసుకొని ఒప్పందాన్ని సమీక్షించాల్సి ఉందని భారత్ స్పష్టంచేసింది. అయితే, దీనిపై పాక్ మాత్రం వ్యతిరేకత వ్యక్తం చేస్తూ వస్తోంది. ఈ పరిణామాల వేళ తాజాగా పహల్గాం దాడితో ఈ ఒప్పందం అమలును భారత్ నిలిపివేస్తూ కఠిన నిర్ణయం తీసుకుంది. దీంతో పాకిస్థాన్ సాగునీటి, తాగునీటి అవసరాలకు అత్యంత కీలకమైన సింధు జలాలు నిలిచిపోనున్నాయి. దీంతో ఆ దేశానికి దిక్కు తోచడం లేదు.

## అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని పిలిపించండి

### - ఆర్మీ చీఫ్‌కు అధికారాలిచ్చిన కేంద్రం

న్యూఢిల్లీ: సరిహద్దుల్లో పాక్‌తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో భారత ఆర్మీ చీఫ్‌కు మరిన్ని అధికారాలను అప్పగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్లు, క్షిపణులతో దాడులకు దిగుతున్న పాక్ బలగాలను తిప్పిగొట్టేందుకు అవసరమైతే సరిహద్దు టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని నిర్ణయించింది. ఇందులోని అధికారులు, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలిపించేందుకు భారత ఆర్మీ చీఫ్‌కు అధికారం కల్పించింది. టెరిటోరియల్ ఆర్మీ రూల్ 1948 కింద కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో రెగ్యులర్ ఆర్మీతో కలిసి టెరిటోరియల్ ఆర్మీ పనిచేస్తుంది.

సైనిక రిజర్వ్ ఫోర్స్‌గా టెరిటోరియల్ ఆర్మీ పనిచేస్తుంటుంది. ప్రత్యర్థులతో తలపడేందుకు భారత్ ఆర్మీతో కలిసి పనిచేసేందుకు ఈ టెరిటోరియల్ ఆర్మీ సిద్ధంగా ఉంటుంది. రెగ్యులర్ ఆర్మీలో ఇది భాగమే అయినప్పటికీ అవసరమైన సందర్భంలోనే ఈ టెరిటోరియల్ ఆర్మీ రంగంలోకి దిగుతుంది. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో టెరిటోరియల్ ఆర్మీ సిద్ధంగా ఉంటుంది. 1962, 1965, 1971 యుద్ధాల్లోనూ భారత సైన్యంతో కలిసి టెరిటోరియల్ ఆర్మీ పనిచేసింది. రెగ్యులర్ ఆర్మీకి సెకండరీ ఫోర్స్‌గా ఉండే టెరిటోరియల్ ఆర్మీలోని సిబ్బందికి నేషనల్ ఎమర్జెన్సీ, అంతర్గత భద్రత విధులకు సంబంధించి శిక్షణ ఇస్తుంటారు. ప్రస్తుతం 32 టెరిటోరియల్ ఆర్మీ ఇన్ఫాంట్రీ బెటాలియన్స్ ఉన్నాయి.

## పీఓకేలో పాక్ బంకర్ ధ్వంసం

శ్రీనగర్: సామాన్య పౌరులను టార్గెట్ చేస్తున్న పాక్‌స్థాన్ సైన్యానికి భారత ఆర్మీ తాజాగా గట్టి దెబ్బకొట్టింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లో ఉన్న ఓ బంకర్‌ను ధ్వంసం చేసింది. ఈ బంకర్ కేంద్రంగానే జమ్మూకశ్మీర్ సరిహద్దు ప్రాంతాల్లో పాక్ దాడులకు దిగుతున్నట్టు సమాచారం. వాస్తవాధీన రేఖకు ఆవల పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న బంకర్‌ను శుక్రవారం ఉదయం సుమారు 5.44 గంటల సమయంలో భారత దళాలు ధ్వంసం చేశాయి. భారీ పేలుడుతో ఒక్కసారిగా రేగిన మంటల్లో పడి బంకర్ తుత్తునీయలైన దృశ్యాలు బయటకు వచ్చాయి.

## సింహాల సేనను నక్క నడిపిస్తే..

# పాక్ ప్రధానిపై ఎంపీ షాహిద్ వెటకారం

### పిరికిపందగా పార్లమెంట్‌లో అభివర్ణన




*పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టిన భారత్.. పాక్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ పరిణామాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న దాయాది దేశం.. భారత్‌పై దాడులకు విఫలయత్నం చేస్తోంది. పాక్ దాడులను భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. గగనతల రక్షణ వ్యవస్థలనూ ధ్వంసం చేశాయి. ఈ పరిణామాలతో పలువురు పాక్ ప్రజలు, రాజకీయ నాయకులు అక్కడి ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా పాక్‌కు చెందిన తెహ్రీక్ -ఏ-ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ ఎంపీ షాహిద్ అహ్మద్.. ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ.. తమ ప్రధాని పిరికివాడని, భారత ప్రధాని నరేంద్ర మోదీ పేరు పలకడానికి కూడా ఆయన భయపడుతున్నారన్నారు. టిప్పు సుల్తాన్ చెప్పిన కోట్‌ను ప్రస్తావిస్తూ.. సింహాల సైన్యాన్ని నక్క నడిపిస్తే, అవి యుద్ధంలో పోరాడలేక ఓడిపోతాయన్నారు. అదే విధంగా సరిహద్దుల్లో ఉన్న తమ సైనికులు ధైర్యంగా భారత్‌తో పోరాడాలనుకున్నా.. దేశ ప్రధానికే ధైర్యం లేనప్పుడు వాళ్ళు ముందడుగు ఎలా వేయగలరని ప్రశ్నించారు. భారత్ దాడి చేసినప్పటి నుంచి ఆ దేశానికి వ్యతిరేకంగా పాక్ ప్రధాని ఒక్క ప్రకటన కూడా చేయలేదని ఎంపీ దుయ్యబట్టారు. ఇటువంటి పరిస్థితుల్లో సరిహద్దులో నిలబడి ఉన్న పాకిస్థాన్ సైనికులకు ప్రభుత్వం ఏం ఆదేశాలు ఇస్తుందని నిలదీశారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదంపై పోరు తలపెట్టిన భారత్‌ను ఇబ్బంది పెట్టేందుకు పాకిస్తాన్ గురువారం రాత్రి దాడులకు దిగింది. అందులో భాగంగా జమ్మూకశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, హరియాణా సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్లను ప్రయోగించింది. అయితే, భారత సైన్యం వాటిని సమర్థంగా తిప్పికొట్టింది. ఉధంపూర్, సాంబా, జమ్ము, అఖ్నూర్, నగ్రోటా, పఠాన్‌కోట్ ప్రాంతాల్లో పాక్ దాడి చేసిన 50 డ్రోన్లను భారత ఆర్మీ కూల్చేసింది.*

# అది.. ఆ రెండు దేశాల వ్యవహారం

### ఘర్షణల్లో తలదూర్చడం మా పని కాదు: వాన్స్



భారత్-పాక్ మధ్య జరుగుతున్న సైనిక ఘర్షణలో తాము జోక్యం చేసుకోబోమని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తేల్చి చెప్పారు. ఫాక్స్ న్యూస్ నిర్వహించిన కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. "రెండు అణుశక్తి దేశాలు ఘర్షణ పడుతూ భారీ సంక్షోభంవైపు రావడంపై మేము ఆందోళన చెందుతున్నాం. వీలైనంత తొందరగా పరిస్థితులు శాంతించాలని కోరుకుంటున్నాం. పాకిస్థాన్‌పై భారత్‌కు కొన్ని ఫిర్యాదులున్నాయి. న్యూఢిల్లీ చర్యలకు పాక్ స్పందిస్తోంది. పరిస్థితులు తగ్గుముఖం పట్టేలా చేయాలని మేము వీరిని ప్రోత్సహించగలం. కానీ, యుద్ధంలో తలదూర్చడం మా పని కాదు. అమెరికాతో దానికి ఏమాత్రం సంబంధం లేదు" అని వాన్స్ వెల్లడించారు. "భారత్, పాక్ ఆయుధాలు వదిలేయాలని అమెరికా చెప్పదు. కానీ, దీనికి ఉన్న ఏకైక మార్గం చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం. అది ప్రాంతీయ సంక్షోభానికి దారితీయకుండా చూసుకోవడం" అని వాన్స్ అన్నారు. గురువారం రాత్రి భారత్-పాక్ మధ్య ఘర్షణ పతాకస్థాయికి చేరింది. దాయాదినుంచి భారత్‌పైకి వచ్చిన దాదాపు 50 డ్రోన్లను సైన్యం కూల్చివేసింది. మరోవైపు భారత్-పాక్ ఉద్రిక్తతలపై అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి టామీ బ్రూస్ స్పందించారు. "ప్రస్తుత ఉద్రిక్తలు మరింత పెరగకూడదన్నారు. ఇరుదేశాల మధ్య పరిస్థితి కొన్ని దశాబ్దాలుగా ఉంది. ఉగ్రదాడి తర్వాత మనం చూస్తున్నది ఆశ్చర్యమేమీ కాదు. కాకపోతే ఇవి మరింత పెరగకూడదు. చర్చలు జరగడానికి కమ్యూనికేషన్లు చాలా ముఖ్యం. అంతేకానీ, నిశ్శబ్దంగా ఉండకూడదు. అమెరికా ఇప్పటికే గత రెండ్రోజుల నుంచి ఇరు దేశాల్లో వివిధ స్థాయి నాయకులతో మాట్లాడుతోంది. ఇక పాకిస్థాన్ పహల్గాం దాడిపై స్వతంత్ర దర్యాప్తును కోరుతోంది. మేము ఉగ్ర కుట్రదారులను చట్టం ఎదుటకు తెచ్చి శిక్షించాలని కోరుతున్నాం" అని బ్రూస్ వెల్లడించారు.

# 14వ పోప్‌గా రాబర్ట్ ప్రివోస్ట్



ప్రపంచవ్యాప్తంగా 140 కోట్లమంది కేథలిక్కులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్న ఘడియ రానేవచ్చింది. వారికి ఆరాధ్యుడైన పోప్ ఎన్నిక ఎట్టకేలకు పూర్తయింది. అమెరికాకు చెందిన 60ఏళ్ల రాబర్ట్ ప్రివోస్ట్‌ను తదుపరి పోప్‌గా ఎన్నుకున్నట్టు వాటికన్ వర్గాలు ప్రకటించాయి. పోప్‌గా అమెరికన్ ఎన్నికకావడం ఇదే ప్రథమం. రాబర్ట్ ప్రివోస్ట్‌ను ఇకపై 14వ పోప్ లియోగా వ్యవహరిస్తారు. సంప్రదాయం ప్రకారం పోప్ లియో సెయింట్ పీటర్స్ కూడలిలోని బాల్కనీ నుంచి తన రాక కోసం ఎదురుచూస్తున్న వేలమంది క్యాథలిక్కులకు దీవెనలందించారు. "శాంతి మీ అందరినీ వెన్నంటి ఉండుగాక' అని ఆయన ఆశీర్వాద వచనాలు పలికారు. అంతకుముందు పోప్ ఎన్నిక పూర్తయిందనడానికి సూచికగా వాటికన్ నగరంలోని సిస్టిన్ చాపెల్ చర్చి పొగగొట్టం నుంచి తెల్లటి పొగ బయటకు వచ్చింది. దీంతో ఎన్నిక ప్రక్రియ పూర్తయినట్టు ప్రపంచానికి సందేశం అందింది. "ఆర్థో రిఠూమ్ కాంక్లేవిస్".. సంప్రదాయబద్ధంగా పోప్ ఎన్నిక పూర్తయిందని వాటికన్ వర్గాలు తెలిపాయి. నిబంధనల ప్రకారం ఎన్నికైన పోప్‌ను "కార్డినళ్లలో అందరికంటే వయసులో పెద్దవారైన మతగురువు అత్యున్నత మతగురువుగా మీ ఎన్నికను అంగీకరిస్తున్నారా" అని ప్రశ్నించారు. "ఇకపై ఏ పేరుతో మిమ్మల్ని పిలవాలని కోరుకుంటారు" అని కూడా అడిగారు. కొత్తగా ఎన్నికైన పోప్ తన ఎన్నికను అంగీకరించడంతో 133మంది కార్డినళ్ల సమావేశం ముగిసింది..

**పోప్ వర్ధిల్లాలి...**

సిస్టిన్ చర్చి పొగకొట్టం నుంచి తెల్లటి పొగ రావడం చూసిన వేలమంది క్యాథలిక్కులు "వైవల్ ఇల్ పపా" (పోప్ వర్ధిల్లాలి) అంటూ నినాదాలు చేశారు. ఆనందంతో కేరింతలు కొడుతూ ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. 14వ పోప్ రాబర్ట్ ప్రివోస్ట్ ఎన్నిక అమెరికాకు గర్వకారణమని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు.

అమెరికాలోని షికాగోకు చెందిన ప్రివోస్ట్ అంతర్జాతీయ అనుభవం కలిగిన వ్యక్తి ఒక మతగురువుగా ఆయన సుదీర్ఘకాలం దక్షిణ అమెరికాలో పనిచేశారు. ఇటీవల బిషప్ నియామక బాధ్యతలు నిర్వహించారు. ప్రివోస్ట్ దాదాపు దశాబ్దకాలంపాటు పెరూలోని ట్రుజిల్లోలో పనిచేశారు. అనంతరం ఆయనను పెరూ దేశంలోని చిక్లాయో నగర బిషప్‌గా నియమించారు. 2014 నుంచి 2023 వరకూ దాదాపు దశాబ్దకాలం ఈ బాధ్యతలు నిర్వహించారు. 2015 నుంచి పెరూ దేశ పౌరునిగా ఆ దేశ పాస్‌పోర్టు కలిగి ఉన్నారు.




# అడుక్కుంటున్న పాక్

### సోషల్ మీడియాలో రుణాల యాచన తరువాత.. ఎక్స్ హ్యాకైందంటూ ప్రకటన

యాచనకు ఇదొక మార్గమా? వైరలైన పీటీఐ ట్రోల్ భారత ఆర్మీ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ఎఫెక్ట్ పాకిస్థాన్‌పై తీవ్రంగానే పడింది. ఉగ్రస్థావరాలపై దాడిని సహించలేకపోయిన ఆ దేశం భారత్ ఆర్మీ, సాధారణ పౌరులపై దాడికి ఉపక్రమించింది. దీంతో పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. భారత్‌పై దుర్మార్గపు దాడులకు పాల్పడుతూ ఆర్థికంగా మరింత కిందికి దిగజారిపోయింది. వాటినుంచి బయటపడేందుకు అంతర్జాతీయ సంస్థలనుంచి రుణాల కోసం వెంపర్లాడుతోంది. తమకు ఆర్థికసాయం చేయాలని సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టింది. ఇదులో భారత్‌పై అక్కసు వెళ్లగక్కడంతో నెట్టింట విపరీతంగా విమర్శలు ఎదుర్కొంది. దీంతో తాము రుణాల కోసం ఏ పోస్టూ చేయలేదని.. తమ 'ఎక్స్' ఖాతా హ్యాక్ అయిందని పాక్ ప్రభుత్వం ప్రకటించడం గమనార్హం. దానిని సమర్థించుకొనేందుకు 'ఫ్యాక్ట్ చెక్' చేసినట్టు ఆ దేశ సమాచార శాఖ ఓ పోస్టు చేసింది..

**పాక్‌కు రుణాలు ఇవ్వొద్దు: భారత్**

పాకిస్థాన్ అంతర్జాతీయ సంస్థల నుంచి ఎలాంటి రుణాలు రాకుండా అడ్డుకొనేందుకు భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోందని కథనాలు వస్తున్నాయి. ఇప్పటికే భారత్ విధానం ఏంటో విదేశాంగ కార్యదర్శి విక్రమ్‌మిస్రి స్పష్టత ఇచ్చారు. అంతర్జాతీయ మానిటరీ ఫండ్‌తో భేటీకానున్న నేపథ్యంలో.. పాక్ 'పోస్టులు' ప్రాధాన్యం సంతరించుకున్నాయి. యుద్ధ వాతావర ణంతో ఇప్పటికే పాకిస్థాన్ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. 'యాచించేందుకు ఇదొక మార్గమా?' అంటూ పాక్‌ను ట్రోల్ చేస్తూ పీటీఐ చేసిన పోస్టు వైరల్‌గా మారింది.

# సైనిక ఘర్షణ ఆందోళనకరం

### భారత్-పాక్ పరిస్థితిపై చైనా స్పందన



భారత్-పాకిస్థాన్‌ల మధ్య జరుగుతున్న సైనిక ఘర్షణపై చైనా స్పందించింది. చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ.. భారత్- పాక్ మధ్య నెలకొన్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా చైనా వ్యతిరేకిస్తుందని తెలిపారు. పొరుగు దేశాలైన భారత్-పాక్ అంతర్జాతీయ చట్టాలను పాటిస్తూ.. శాంతి, స్థిరత్వం కోసం కృషి చేయాలని కోరారు. పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసే చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని సూచించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి అంతర్జాతీయ సమాజంతో కలిసి.. నిర్మాణాత్మక పాత్ర పోషించడానికి తాము సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడి అనంతరం భారత జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోభాల్ ప్రపంచ దేశాల సలహాదారులు, కార్యదర్శులతో మాట్లాడారు. ఇందులోభాగంగా చైనా విదేశాంగ మంత్రితో మాట్లాడుతూ.. ఉద్రిక్తతలను పెంచే ఉద్దేశం భారత్‌కు లేదన్నారు. అయితే, పరిస్థితులను తీవ్రతరం చేసేలా పాక్ వ్యవహరిస్తే.. భారత్‌నుంచి ప్రతిస్పందన మరింత గట్టిగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని అమెరికా, బ్రిటన్, సౌదీ అరేబియా, జపాన్, రష్యా, ఫ్రాన్స్ దేశాల భద్రతా సలహాదారులు, కార్యదర్శులకూ దోభాల్ వివరించారు.

# బీసీసీఐ సంచలన నిర్ణయం.. ఐపీఎల్ వాయిదా

## దేశ ప్రయోజనాల కంటే ఏదీ ఎక్కువ కాదు - వారం రోజుల పాటు వాయిదా

## త్వరలో నూతన షెడ్యూల్‌ను విడుదల చేస్తామన్న బీసీసీఐ

ఐపీఎల్ 2025 వాయిదాపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) అధికారికంగా స్పందించింది. ఫ్రాంచైజీల విజ్ఞప్తులు, ఆటగాళ్ల ఆందోళనల నేపథ్యంలో ఐపీఎల్ 2025 సీజన్‌ను వారం రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. *భారత సాయుధ బలగాలకు బీసీసీఐ అండగా నిలుస్తుందని, వారి ధైర్య సాహసాలకు సెల్యూట్ చేస్తుందని పేర్కొంది. ఈ మేరకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ శుక్రవారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది.*

*'ఫ్రాంచైజీల నుంచి వచ్చిన విజ్ఞప్తులు.. వారి ఆటగాళ్ల ఆందోళనలను పరిగణలోకి తీసుకొని ఐపీఎల్ 2025 సీజన్‌ను వారం పాటు వాయిదా వేస్తున్నాం. అలాగే బ్రాడ్‌కాస్టర్, స్పాన్సర్స్‌తో పాటు ఐపీఎల్ వాటాదారులతో సంప్రదింపులు జరిపిన తర్వాతే ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే భారత సాయుధ దళాల బలం, సంసిద్ధతపై బీసీసీఐ పూర్తి విశ్వాసం ఉంచినప్పటికీ.. బోర్డు వాటాదారుల సమష్టి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగడం మంచిదని భావించాం.*



*ఈ కఠిన సమయంలో దేశానికి బీసీసీఐ అండగా నిలుస్తుంది. భారత ప్రభుత్వంతో పాటు సాయుధ దళాలు, దేశ ప్రజలకు సంఘీభావాన్ని తెలియజేస్తున్నాం. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సాయుధ దళాల ధైర్య సాహసాలు, నిస్వార్థ సేవకు బీసీసీఐ సెల్యూట్ చేస్తోంది. ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత దళాలు జరిపిన దాడులు.. పాకిస్థాన్ సాయుధ దళాల దుస్సాహసాన్ని తిప్పికొట్టిన తీరును బీసీసీఐ కొనియాడుతోంది. భారత సైన్యం తమ చర్యలతో స్ఫూర్తి దాయకంగా నిలుస్తోంది.'అని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ వరుసగా రెండు ట్వీట్స్ చేసింది.*

*ఈ తర్వాత ఈ విషయాలనే ప్రస్తావిస్తూ.. బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా ఓ ప్రకటనను విడుదల చేశారు. సంబంధిత అధికారులు, వాటాదారులతో సంప్రదించి పరిస్థితిని సమగ్రంగా అంచనా వేసిన తర్వాత, ఐపీఎల్ 2025 కొత్త షెడ్యూల్‌ను ప్రకటిస్తామని తెలిపారు. క్రికెట్ జాతీయ అభిరుచిగా ఉన్నప్పటికీ.. దేశ భద్రత కంటే ఎక్కువ కాదని ఈ ప్రకటనలో స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాల కంటే బీసీసీఐకి ఏదీ ఎక్కువ కాదని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో తమకు అండగా నిలిచిన బీసీసీఐ ముఖ్య వాటాదారులు అయినా అధికారిక బ్రాడ్ కాస్టర్ జియో హాట్ స్టార్, టైటిల్ స్పాన్సర్ టాటా, అసోసియేట్ భాగస్వాములకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారం రోజుల తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య పరిస్థితులు సద్దుమణిగితే.. ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభం కానుంది.*

## భారత్-పాక్ యుద్ధం.. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియానికి బాంబు బెదిరింపులు

భారత్, పాక్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాయాది దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న తరుణంలో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్(DDCA)కు శుక్రవారం ఉదయం అరుణ్ జైట్లీ స్టేడియాన్ని బాంబులు పెట్టి పేల్చివేస్తామని బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది.

దేశ రాజధానిలోని ఈ స్టేడియం ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీకి ఇది హోంగ్రౌండ్. ఐపీఎల్ టోర్నమెంట్‌ను ఒక వారం పాటు నిలిపివేయడానికి ముందు ఉన్న షెడ్యూల్ ప్రకారం.. మే 11న ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరగనున్న ఐపీఎల్ 2025 మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది.

డీడీసీఏ ఉన్నతాధికారి ఒకరు దీనిని ధ్రువీకరించారు. దీని గురించి ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించామని ఆయన చెప్పారు. ఉదయం బెదిరింపు మెయిల్ రావడంతో ఢిల్లీ పోలీసులను సంప్రదించామని.. వారు స్టేడియాన్ని తనిఖీ చేశారని కూడా వెల్లడించారు. భారత్ అంతటా పాకిస్థాన్ కు విధేయులైన స్లీపర్ సెల్స్ ఉన్నాయని.. ఆపరేషన్ సిందూర్ కోసం వాటి యాక్టివేట్ చేస్తామని బెదిరింపు ఈ-మెయిల్‌లో ఉంది.

# యశస్వి యూటర్న్!



భారత యువ ఓపెనింగ్ బ్యాటర్, రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న యశస్వి జైస్వాల్ తన మనసును మార్చుకున్నాడు. దేశవాళీ క్రికెట్‌లో గోవా తరఫున ఆడాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. 23 ఏళ్ల యశస్వి జైస్వాల్ ఇప్పుడు ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు తన ఎన్వోసీని ఉపసంహరించు కుంటూ ఒక ఇమెయిల్ రాశాడు. తదుపరి దేశీయ సీజన్‌లో ముంబైకి ప్రాతినిధ్యం వహించడానికి తాను అందుబాటులో ఉన్నానని చెప్పాడు.

ఎంసీఏ జారీ చేసిన ఎన్వోసీని వెనక్కు తీసుకోవాలని కోరాడు. గోవాకు వెళ్లాలనుకున్న తన ప్రణాళికను ఉపసంహరించుకున్నట్లు వెల్లడించాడు. ముంబై క్రికెట్ అసోసియేషన్ తనను ముంబైకి ఆడేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేశాడు. ఎంసీఏ ఇచ్చిన నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను బీసీసీఐకి గానీ, గోవా క్రికెట్ అసోసియేషన్‌కు గానీ సమర్పించలేదని పేర్కొన్నాడు.

యూపీలో పుట్టిన యశస్వి జైస్వాల్ ముంబై తరఫున దేశవాళీ క్రికెట్ ఆడి భారత్ తరఫున ఆడడంతో పాటు ఐపీఎల్‌లో చోటు దక్కించుకున్నాడు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ భారత్ తరఫున ఆడుతూ తన టెస్ట్ కెరీర్‌ను అద్భుతంగా ప్రారంభించాడు. వ్యక్తిగత కారణాల వల్ల తనకు జీవితాన్ని ఇచ్చిన ఎంసీఏను వదిలివెళ్లాలనుకున్న మళ్లీ మనసు మార్చుకున్నాడు. గోవా క్రికెట్ అసోసియేషన్ కు ఆశ చూపించి.. మళ్లీ తిరిగి ముంబైకే ఆడాలనుకుంటున్నాడు. గోవా తనకు నాయకత్వ పాత్రను ఆఫర్ చేసిందని.. అందుకే గోవా తరఫున ఆడాలని నిర్ణయించు కున్నట్లు యశస్వి జైస్వాల్ చెప్పాడు.

యశస్వి జైస్వాల్ ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు పంపిన ఈ-మెయిల్‌లో.. "నాకు ఇచ్చిన ఎన్వోసీని ఉపసంహరించుకోవాలనే అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని అభ్యర్థిస్తున్నాను. గోవాకు మకాం మార్చాలని కొన్ని కుటుంబ ప్రణాళికలు వేసుకున్నాను. అవి ప్రస్తుతానికి నిలిపివేయబడ్డాయి. కాబట్టి ఈ సీజన్‌లో ముంబై తరఫున ఆడడానికి అనుమతించమని ఎంసీఏను అభ్యర్థిస్తున్నాను. నేను బీసీసీఐకి గానీ, గోవా క్రికెట్

జైస్వాల్ 11 సంవత్సరాల వయసులో ఉత్తరప్రదేశ్‌లోని భడోహి జిల్లాలోని సూర్యవాన్ గ్రామం నుండి క్రికెట్ ఆడటానికి ముంబైకి వెళ్లాడు. యశస్వి జైస్వాల్ అండర్-19 రోజుల నుంచి భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. కొన్ని సంవత్సరాల క్రితం యశస్వి జైస్వాల్ విజయ్ హజారే ట్రోఫీలో డబుల్ సెంచరీ సాధించడం ద్వారా వెలుగులోకి వచ్చాడు. ముంబై తరఫున జైస్వాల్ ప్రదర్శన జాతీయ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించింది. జైస్వాల్‌కు ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో ఒప్పందం లభించింది. 2024-25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో జైస్వాల్ ఐదు టెస్టుల్లో 43.44 సగటుతో 391 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియాపై అద్భుతంగా రాణించాడు.



# టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ ?

టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా మళ్లీ విరాట్ కోహ్లీ బాధ్యతలు చేపట్టనున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. టెస్ట్ ఫార్మాట్‌కు రోహిత్ శర్మ వీడ్కోలు పలకడంతో టీమిండియా తదుపరి టెస్ట్ కెప్టెన్ ఎవరా? అనేది చర్చనీయాంశంగా మారింది. జస్ప్రీత్ బుమ్రా, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్ పేర్లు వినిపిస్తున్నా.. సెలెక్టర్లు విరాట్ కోహ్లీవైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్‌గా ఉన్న జస్ప్రీత్ బుమ్రాకు సారథ్య బాధ్యతలు దక్కాల్సింది. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ శర్మ గైర్హాజరీలో బుమ్రా.. అద్భుత ప్రదర్శన కనబర్చాడు. ఈ పర్యటనలో 32 వికెట్లు తీసి కెప్టెన్సీ బాధ్యతలు తన ప్రదర్శనకు అడ్డంకి కాదని నిరూపించుకున్నాడు. సారథిగా ఉంటే మరింత మెరుగ్గా రాణిస్తానని చాటి చెప్పాడు. కానీ బౌలర్‌గా ఎక్స్‌ట్రా ఎఫర్ట్ పెట్టే క్రమంలో వెన్ను గాయానికి గురై జట్టుకు దూరమయ్యాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడలేకపోయాడు.

**బుమ్రా ఔట్..**

ఈ గాయం నేపథ్యంలో బుమ్రాను లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. వైస్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి కూడా తప్పించేందుకు సిద్ధమయ్యారని వార్తలు వచ్చాయి. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా.. ఇంగ్లండ్ పర్యటనలో 5 టెస్ట్‌లకు ఐదు మ్యాచ్‌లు ఆడలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే అతన్ని లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ పేర్లను కూడా నిశితంగా పరిశీలిస్తున్నారు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు.

**అనుభవం నేపథ్యంలోనే..**

ఐపీఎల్‌లోనూ గుజరాత్ టైటాన్స్‌ను అద్భుతంగా నడిపిస్తున్నాడు. అయితే సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత జట్టును నడిపించే అనుభవం అతనికి లేదని సెలెక్టర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేఎల్ రాహుల్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తే ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంది. అది అతని ఆటపై ప్రభావం చూపనుంది. రిషభ్ పంత్ పరిస్థితి కూడా అదే. ఈ క్రమంలోనే అనుభవం కలిగిన విరాట్ కోహ్లీకే మళ్లీ టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలనే యోచనలో సెలెక్టర్లు ఉన్నట్లు తెలుస్తోంది.

హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా కోహ్లీ వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అయితే టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతల చెపట్టేందుకు విరాట్ కోహ్లీ విముఖత చూపిస్తున్నట్లు తెలుస్తోంది. కనీసం ఇంగ్లండ్ పర్యటన వరకైనా కెప్టెన్‌గా వ్యవహరించాలని కోహ్లీని సెలెక్టర్లు ఒప్పిస్తున్నట్లు సమాచారం.

**సక్సెస్‌ఫుల్ టెస్ట్ కెప్టెన్..**

టెస్ట్‌ల్లో అత్యంత విజయవంతమైన భారత కెప్టెన్లలో విరాట్ కోహ్లీ టాప్‌లో ఉన్నాడు. అతని సారథ్యంలో భారత్ 68 మ్యాచ్‌లు ఆడి 40 విజయాలు సాధించింది. మరో 11 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. కెప్టెన్‌గా కోహ్లీ టెస్ట్‌ల్లో 5,864 పరుగులు చేశాడు. ఇందులో 20 సెంచరీలతో పాటు 7 డబుల్ సెంచరీలు నమోదు చేశాడు. కోహ్లీ సారథ్యంలో సొంతగడ్డపై 11 టెస్ట్ సిరీస్‌లు గెలిచింది. విదేశాల్లో అత్యధిక విజయాలు సాధించిన భారత కెప్టెన్‌గానూ విరాట్ కోహ్లీ రికార్డ్ సాధించాడు. కోహ్లీ సారథ్యంలో విదేశాల్లో భారత్.. 15 విజయాలు నమోదు చేసింది. కోహ్లీ సారథ్యంలో భారత టెస్ట్‌ల్లో నెంబర్ వన్ ర్యాంక్‌ను కూడా సొంతం చేసుకుంది. అరంగేట్ర డబ్ల్యూటీసీ 2021 ఫైనల్ కూడా చేరింది.



దాయాది పాకిస్థాన్ మరోసారి వక్రబుద్ధి చూపి జమ్మూకశ్మీర్ సహా పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో దాడులకు తెగబడిన సంగతి తెలిసిందే. జమ్మూ ఎయిర్‌పోర్టుతో పాటు జైసల్మేర్ విమానాశ్రయం లక్ష్యంగా చేసిన దాడులను భారత్ సమర్థంగా తిప్పి కొట్టింది. దీంతో భారత ఆర్మీపై ప్రము ఖులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'మరింత ముందుకుసాగండి.. మీ వెంట మేమున్నాంటూ' పోస్టు పెడుతున్నారు. ఆర్మీకి సెల్యూట్ చేస్తున్నారు. అలాగే ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. జమ్మూలో ఉంటోన్న బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ సోదరుడు చెప్పిన మాటలను ఆయన పంచుకున్నారు. అక్కడ దాడి జరిగిన

# మాకు మీరున్నారు.. మీవెంట మేముంటాం!

నేపథ్యంలో తన సోదరుడికి ఫోన్ చేసినట్టు చెప్పారు. "భయ్యా.. మనం భారతదేశంలో ఉన్నాం. భారతీయులం. మన రక్షణ సైన్యం, వైష్ణోమాతా మనల్ని కంటికిరెప్పలా కాపాడుకుంటారు. పాక్‌కు సంబంధించిన ఒక్క క్షిపణి కూడా మన భూమిని తాకనివ్వరు. భారత్ మాతాకీ జై" అని తన సోదరుడు చెప్పినట్టు అనుపమ్ సోషల్ మీడియాలో తెలిపారు.

భారత సైన్యానికి మరింత శక్తినివ్వాలని ప్రార్థిస్తున్నాను. మన రక్షణ దళాలు ధైర్యంగా సాగుతూ.. శత్రువుల గుండెల్లో భయాన్ని నింపాలి – సాయిదుర్గతేజ్

వాళ్లు ప్రారంభించారు. మనం ముగిస్తాం. భారత సాయుధ దళాల కోసం ఎప్పుడూ ప్రార్థిస్తూనే ఉంటాం – మంచు విష్ణు

శత్రు దేశం జమ్మూను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజలంతా జాగ్రత్తగా ఉండండి. –కంగనా రనౌత్

మమ్మల్ని కాపాడుతున్న మీకు కృతజ్ఞతలు. మీరంతా సురక్షితంగా ఉండండి. –వీర్ దాస్




# కమల్ ప్రత్యేక శ్రద్ధ



కోలీవుడ్ విలక్షణ నటుడు కమల్‌హాసన్ హీరోగా ఎవర్ గ్రీన్ దర్శకుడు మణిరత్నంతో చేస్తున్న భారీ చిత్రం "థగ్ లైఫ్". ఇక సినిమాపై సాలిడ్ హైప్ ఆల్రెడీ నెలకొనగా.. చిత్రం కోసం తెలుగు ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి సినిమాకి ఫస్ట్ సింగిల్ నుంచే కమల్ అండ్ టీం ప్రమోషన్స్‌ని ఆల్రెడీ స్టార్ట్ చేసేసారు. మొదటి పాట నుంచే గట్టి ప్రమోషన్స్ సినిమాకి స్టార్ట్ కాగా మన తెలుగు ప్రమోషన్స్‌ని కూడా మేకర్స్ స్టార్ట్ చేశారు. మరీ ముఖ్యంగా కమల్ హాసన్ మామూలు డెడికేషన్‌లో ఈ ప్రమోషన్స్‌లో పాల్గొనడం లేదని చెప్పాలి. తనతో ఉన్న కొందరు హీరోలు అయినా మారుతున్నారు కానీ కమల్ మాత్రం నాన్ స్టాప్‌గా ప్రమోషన్స్‌లో కొనసాగుతున్నారు. మరి తననుంచి ఈ రేంజ్‌లో డెడికేషన్ అనేది సినిమా కోసం అతను పడుతున్న తపనను అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. జూన్ 5న గ్రాండ్‌గా థగ్ లైఫ్ రిలీజ్ కాబోతుంది.

## టీజర్‌కి రెడీ అయిన వార్-2

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్‌లు హీరోలుగా నటించిన భారీ యాక్షన్ థ్రిల్లర్ "వార్ 2". దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ నుంచి ఒక్క రిలీజ్ డేట్ వినా మన హీరోల ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా బయటకి రాలేదు. ఇవి కాదు కానీ నేరుగా టీజర్‌నే మేకర్స్ ఇపుడు దింపబోతున్నట్టుగా సాలిడ్ బజ్ వినిపిస్తుంది. వార్ 2 టీజర్‌ని మేలోనే మేకర్స్ విడుదల చేయనున్నారట. వస్తే ఎన్టీఆర్ బర్త్ డే కానుకగా లేదా



నెలాఖరున టీజర్ ఉండొచ్చని టాక్. ఈ చిత్రానికి యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణం వహిస్తుంటే.. వారి స్పై యూనివర్స్‌లో భాగంగా సినిమా రాబోతుంది. ఈ అవైటెడ్ ప్రాజెక్టు ఆగస్ట్ 14న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

# బోర్డులోకి కేథరిన్..

టాలీవుడ్‌లో తెరకెక్కనున్న క్రేజీ ప్రాజెక్టుల్లో మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో రాబోతున్న సినిమా ఒకటి. సినిమాను ఇటీవల అధికారికంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. అనిల్ రావిపూడి తనదైన మార్క్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దబోతున్నారు. ఇక ఈ సినిమాకు సంబంధించి ఇప్పుడు క్రేజీ న్యూస్ సినీ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. ఈ చిత్ర షూటింగ్ మే 22 నుంచి స్టార్ట్ కాబోతుందని తెలుస్తోంది. ప్రస్తుతం యుకె టూర్‌లో ఉన్న చిరంజీవి తిరిగి ఇండియాకి రాగానే చిత్ర యూనిట్‌తో సమావేశం కానున్నాడట. ఆ తర్వాత కొన్ని కీలక సీన్స్‌తోపాటు ఓ సాంగ్ షూట్‌తో ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమాలో నయనతార, కేథరిన్ త్రెసా హీరోయిన్లుగా నటిస్తున్నట్లు సమాచారం. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు.



# నానీకి జోడీగా..


హిట్ 3 సక్సెస్ తర్వాత హీరో నాని.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో 'ది ప్యారడైజ్' ప్రారంభించాడు. రేపో ఎల్లుండో షూటింగ్‌లో జాయిన్ అవుతాడు. అయితే, ఈ సినిమాలో నాని సరసన హీరోయిన్‌గా యంగ్ బ్యూటీ కయాదు లోహర్ ఎంపికైనట్టు వార్తలు వస్తున్నాయి. తమిళ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన 'డ్రాగన్' మూవీలో నటించిన ఈ బ్యూటీ తన నటనతో ఆడియన్స్‌కు దగ్గరయ్యింది. దీంతో 'ది ప్యారడైజ్' మూవీ కోసం దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఎంపిక చేసినట్టు వార్తలు వస్తున్నాయి. సినిమాలో మరో స్టార్ బ్యూటీ



కూడా నటించబోతున్నట్లు సమాచారం. వీటిపై మేకర్స్ అఫీషియల్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

# వీరమల్లు.. పాలిట్రిక్స్!

పవన్ కళ్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో హరిహర వీరమల్లు మూవీపై ఎలాంటి క్రేజ్ నెలకొందో తెలిసిందే. సినిమాను దర్శకుడు జ్యోతికృష్ణ డైరెక్ట్ చేస్తుండగా హిస్టారికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానుంది. ఇటీవలే సినిమా షూటింగ్‌ను



పవన్ ముగించాడు. అయితే, ఈ సినిమాలో పవన్ నుంచి కొన్ని పొలిటికల్ పంచులు వినిపించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో కొన్ని పవర్‌ఫుల్ డైలాగులు పవన్ నోటినుంచి వినిపించబోతున్నట్లు చిత్రవర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమాలో "డబ్బుల కోసం.. పదవుల కోసం నమ్మిన ధర్మాన్ని మార్చుకునే మనిషిని కాను" అనే పవర్‌ఫుల్ డైలాగ్ ఉండబోతుందని సినీ సర్కిల్స్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. పవన్ రియల్ లైఫ్‌కు చాలా దగ్గరగా డైలాగ్ ఉండటంతో ప్రేక్షకులను ఇది ఖచ్చితంగా ఆకట్టుకుంటుందని మేకర్స్ భావిస్తున్నారట. ఇక ఈ సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా బాబీ డియోల్ విలన్ పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమాకు ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తుండగా ఏ.ఎం.రత్నం నిర్మిస్తున్నారు.